మహబూబ్‌నగర్
నాగర్‌కర్నూల్
జోగులాంబగద్వాల్
నారాయణపేట
వనపర్తి

నేటి దినపత్రిక
సూర్య
www.suryaa.com
17వ వసంతంలోకి



## పోలింగ్ కేంద్రాల్లో ఓటర్లకు అవసరమైన
# కనీస మౌలిక సౌకర్యాలు కల్పించాలి

- పాఠశాలలకు విద్యార్థులు వంద శాతం హాజరయ్యేలా చూడాలి
- గ్రామాల్లో తాగునీటి సమస్యలు పరిష్కరించాలి
- జిల్లా కలెక్టర్ తేజస్ నందలాల్ పవార్



**వనపర్తి ప్రతినిధి, మేజర్‌న్యూస్:** అన్ని పోలింగ్ కేంద్రాల్లో ఓటర్లకు అవసరమైన కనీస మౌలిక సౌకర్యాలు ఉండే విధంగా చర్యలు తీసుకోవాలని జిల్లా కలెక్టర్ తేజస్ నందలాల్ పవార్ ఆదేశించారు. పోలింగ్ కేంద్రాల రూట్ నిర్ధారణ కొరకు గురువారం ఉదయం ఖిల్లా ఘనపురం మండల పరిధిలోని దాదాపు అన్ని పోలింగ్ స్టేషన్లను రూట్ వారీగా తిరుగుతూ పరిశీలించారు. ప్రాథమిక పాఠశాల ముందలి తాండా పోలింగ్‌కేంద్రం సంఖ్య 13, వెనకి తండా 12,మామిడిమాడాలో 10, 11, సల్కెలాపూరులో 15, 16, అప్పరెడ్డిపల్లిలో 17,18 మల్కిమియాన్‌పల్లి లో 20, బొడుగట్టు తాండాలో 19/ఎ, రోడ్డు మీది తాండాలో 23 పోలింగ్ స్టేషన్లను సందర్శించారు. ఆయా పోలింగ్ స్టేషన్లలో ఓటర్ల జాబితాలను పరిశీలించారు. డూప్లికేట్ ఓట్లు ఏమైనా ఉన్నాయా అని బి.ఎల్.ఒలను అడిగి తెలుసుకున్నారు. 85 సంవత్సరాల వయస్సు దాటిన వారిని, దివ్యాంగుల పేర్లను జాబితాలో మార్కింగ్ చేయాలని ఆదేశించారు. పోలింగ్ స్టేషన్లలో కనీస మౌలిక సదుపాయాలు (లైట్లు, ఫాన్స్, తాగు నీరు, మరుగుదొడ్లు, ర్యాంప్ ) వంటి మౌలిక వసతులు ఉండే విధంగా చూసుకోవాలని ఆదేశించారు. పోలింగ్ స్టేషన్ల సందర్శనలో భాగంగా కలెక్టర్ ప్రభుత్వ పాఠశాలలను సైతం తనిఖీ చేశారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ పాఠశాలలకు విద్యార్థులు వంద శాతం హాజరయ్యేలా చూడాలని, బడి బయట పిల్లలు ఎవరూ ఉండకూడదని ఆదేశించారు. పాఠశాలల్లో విద్యార్థుల హాజరు శాతం పెంచేలా కృషి చేయాలని చెప్పారు. మామిడిమాడ, వెనికి తండా, ముందరి తాండ పాఠశాలల్లోని విద్యార్థులతో ముచ్చటించారు. విద్యార్థుల విద్యా ప్రమాణాలు, సామర్థ్యాలను పరిశీలించారు. గణితం, తెలుగు అభ్యసన సామార్థ్యాల్ని పరిశీలించారు. వెనికి తండా అంగన్వాడీ లో స్టాక్ రిజిస్టర్, పోషకహార సామాగ్రిని నిలువలను పరిశీలించారు. గ్రామాల్లో తాగునీటి సమస్యలు పరిష్కారం చేయాలని అధికారులను ఆదేశించారు. ఘనపూర్ ఎమ్మార్వో ఆర్. పాండు, ఎంపీడివో టి. వెంకటాచారి, అయా పాఠశాలల ఉపాధ్యాయులు, ఎన్నికల అధికారులు తదితరులు పాల్గొన్నారు.







## ఎమ్మెల్సీ ఎన్నికల్లో..
# క్యాంప్ రాజకీయాల జోరు

- స్థానిక సంస్థల ప్రజా ప్రతినిధులకు గాలం
- జీవన్ రెడ్డి వర్సెస్ నవీన్ రెడ్డి ఢీ అంటే ఢీ ...
- పట్టు కోసం తెరాస... గెలుపు కోసం కాంగ్రెస్ ప్రయత్నాలు





**మహబూబ్‌నగర్ బ్యూరో, మేజర్‌న్యూస్:** కసిరెడ్డి నారాయణ రెడ్డి ఎమ్మెల్యేగా గెలుపొందడంతో ఖాళీ అయిన మహబూబ్‌నగర్ స్థానిక సంస్థల ప్రజా ప్రతినిధుల ఎమ్మెల్సీ ఎన్నిక కాంగ్రెస్ టిఆర్‌యస్ పార్టీలకు సవాల్‌గా మారింది. ఈ నియోజకవర్గంలో దాదాపు 1500 ఓట్లు ఉన్నాయి. ఈ నేపథ్యంలో టిఆర్‌యస్ పార్టీకి చెందిన స్థానిక సంస్థల ప్రజా ప్రతినిధులే అధిక సంఖ్యలో ఓటర్లుగా నమోదు కావడంతో టిఆర్‌యస్ శ్రేణులు గెలుపు ధీమాలో ఉన్నారు. అయితే కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి రావడంతో పాటు మహబూబ్‌నగర్ జిల్లాలో 12 మంది కాంగ్రెస్ ఎమ్మెల్యేలు గెలుపు సాధించడంతో సీన్ మారింది. జడ్‌పిటిసిలు, ఎంపిటిసిలు, మున్సిపల్ చైర్మన్లు, కౌన్సిలర్లు అన్నిచోట్ల ఎమ్మెల్సీ ఎన్నికల వేల పార్టీలు మారుతుండడంతో రాజకీయ పార్టీల్లో కలవరం మొదలైంది. ఎలాగైన ఎమ్మెల్సీ ఎన్నికల్లో పోటీ చేస్తున్న టిఆర్‌యస్ అభ్యర్థి నవీన్ రెడ్డి గెలిపించడం ద్వారా పట్టు సాధించాలని టిఆర్‌యస్ పార్టీ శక్తి యుక్తులను ప్రదర్శిస్తుంది. తమ పార్టీకి చెందిన స్థానిక సంస్థల నేతలు చేజారిపోకుండా జగ్రత్తలు పడుతున్నారు. మరోవైపు ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి సొంత జిల్లా కావడంతో ఇక్కడి కాంగ్రెస్ ఎమ్మెల్యేలు ఎమ్మెల్సీ ఎన్నికల్లో ఎలాగైన గెలిచి తీరాలన్న కసితో ప్రయత్నాలు ముమ్మరం చేశారు. ఒక్కొక్క ఓటుకు ప్రధాన్యాత క్రమంలో తమవైపు తిప్పుకొనేలా రాజకీయ ఎత్తుగడ వేస్తున్నారు. ఈ క్రమంలో

మిగతా 2లో

# అక్రమ వెంచర్లపై చర్యలు తీసుకుంటాం

- తాండ్ర వెంచర్ పరిశీలన : ఎంపీఓ దేవేందర్



**కల్వకుర్తి మేజర్‌న్యూస్:** అక్రమ వెంచర్లని తమ దృష్టికి వస్తే పరిశీలించి చర్యలు తీసుకుంటామని ఎంపీఓ దేవేందర్ తెలిపారు. గురువారం మండల పరిధిలోని తాండ్ర గ్రామపంచాయతీ శివారులో గల సర్వేనెంబర్ 342, 343, 344, 345, 346 గల సింగపూర్ సిక్స్ లో ఏర్పాటు చేసిన 20 ఎకరాల వెంచర్ ను పంచాయతీ కార్యదర్శి తో కలిసి పరిశీలించారు, ఈ సందర్భంగా ఎంపీ ఓ దేవేందర్ మాట్లాడుతూ 2018 చట్ట ప్రకారం జిపి లేఅవుట్లు చేయకూడదని, డిటిసిపి లే అవుట్లే చేయాలని సూచించారు, ప్రతి వెంచర్ లో 10% భూమిని జిపి కి కేటాయించాలని, తక్కువగా ఉంటే భూ యజమానికి నోటీసులు జారీ చేస్తామన్నారు, నిర్మాణాలకు కూడా అనుమతించబడవని వెల్లడించారు, జిపికి ఇచ్చిన 10% భూమి హద్దులను గుర్తించి బోండరి ఏర్పాటు చేస్తామన్నారు, జిపి కి ఇచ్చిన లేఔట్ ప్రకారమే ప్లాట్లను విక్రయించాలని, అక్రమ లేఅవుట్లు సృష్టించి విక్రయిస్తే చర్యలు తప్పవని హెచ్చరించారు.

# ఎమ్మెల్సీ ఎన్నికలకు ఏర్పాట్లు పూర్తి

- ఎన్నికల రిటర్నింగ్ అధికారి జి రవి నాయక్

**మహబూబ్ నగర్, మేజర్ న్యూస్:** ఈ నెల 28 న జరుగనున్న మహబూబ్ నాగర్ స్థానిక సంస్థల నియోజకవర్గ శాసనమండలి ఊప ఎన్నిక ప్రశాంతంగా, పారదర్శకంగా నిర్వహించేందుకు ఏర్పాట్లు పూర్తీ చేయాలని రిటర్నింగ్ అధికారి,మహబూబ్ నగర్ జిల్లా కలెక్టర్ రవి నాయక్ అధికారులను ఆదేశించారు. గురువారం మహబూబ్ నగర్ స్థానిక సంస్థల నియోజక వర్గ శాసన మండలి ఊప ఎన్నిక ఏర్పాట్ల పైనియోజకవర్గపరిధిలోని మహబూబ్‌నగర్, నాగర్ కర్నూల్, వన పర్తి,నారాయణ పేట, గద్వాల, వికారాబాద్, రంగారెడ్డి జిల్లాల ఏ.అర్.ఓ.లు,ఊప ఎన్నిక నిర్వహణకు నియమించిన నోడల్ అధికారులతో వెబెల్స్ సమావేశం నిర్వహించి ఊప ఎన్నిక నిర్వహణ పోలింగ్,కౌంటింగ్ ఏర్పాట్లు సమీక్షించి సూచనలు చేశారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఏ.అర్. ఓ.లు,నోడల్ అధికారులు సమన్వయంతో పనిచేసి భారతఎన్నికలసంఘం ఆదేశాల ననుసరించి ఎటువంటి లోటు పాట్లు లేకుండా ఏర్పాట్లు పూర్తి చేయాలని అన్నారు. ఊపఎన్నిక నిర్వహణకు పోలింగ్ సిబ్బంది సెక్టార్ అధికారులు, మైక్రో అబ్జర్వర్,పి. ఓ.,ఏ.పి. ఓ ఇతర పోలింగ్ సిబ్బంది నియామకం చేసి ఉత్తర్వులు జారీ చేయాలని అన్నారు. మాస్టర్ ట్రైనర్ ల ద్వారా పి. ఓ., ఏ.పి. ఓ,ఇతర పోలింగ్ సిబ్బందికి మొదటి,రెండవ ఈ నెల 23,26 తేదీ ల్లో శిక్షణా కార్యక్రమాలను నిర్వహించాలని ఆదేశించారు. ఊప ఎన్నిక బ్యాలెట్ పేపర్ లో ప్రాధాన్యత ప్రకారం అసెంబ్లీ,లోక్ సభఎన్నికలకు భిన్నంగా నిర్వహించడం జరుగుతుందని ,ఓటింగ్ విధానం పై శిక్షణా లో వివరించాలని అన్నారు..ఊప ఎన్నికకు 10 పోలింగ్ కేంద్రాలు ఏర్పాటు చేసినట్లు తెలిపారు. డిస్ట్రిబ్యూషన్ అండ్ రిసెప్షన్ సెంటర్ మహబూబ్ నగర్ ప్రభుత్వ జూనియర్ కళాశాల లో ఏర్పాటు చేసినట్లు తెలిపారు. ఈ నెల 27న పోలింగ్ మెటీ రియల్ పోలింగ్ కేంద్రాలకు పంపిణీ చేయడం జరుగుతుందని అన్నారు.పటిష్ట బరోబస్తును ఏర్పాటు చేసి ఎస్కార్ట్‌తో పోలింగ్ కేంద్రాలకు పంపిణీ చేయడం జరుగుతుందని అన్నారు.పోలింగ్ కేంద్రాల కు సెక్టార్ అధికారులు,పోలీస్ నోడల్ అధికారి జాగ్రత్తగా చేరవేయాలని అన్నారు. పోలింగ్ కేంద్రాల్లో వెబ్ కాస్టింగ్, వీడియో గ్రఫీ నిర్వహించడం జరుగుతుందని,అదే విధంగా సూక్ష్మ పరిశీలకులు ను నియమించ నున్నట్లు తెలిపారు. పోలింగ్ మెటీరియల్ ,బ్యాలెట్ బాక్స్ లు,సమకూర్చు కొని సిద్దంగా ఉంచు కోవాలని సూచించారు. వాహనాలు అవసరం అంచనా వేసి రవాణా నోడల్ అధికారి సిద్దం చేసుకోవాలని అన్నారు.అన్ని పోలింగ్ స్టేషన్ లలో ,డి.అర్.సి సెంటర్,కలెక్టర్ కార్యాలయం లలో. పోలీస్ శాఖ తగిన బందో బస్తు సెక్యూరిటీ ప్లాన్ రూపొందించు కోవాలని అదనపు ఎస్.పి.కి సూచించారు. ఎన్నికల ప్రవర్తనా నియమావళి పకడ్బందీ గా అమలు చేయాలని,ఎన్నికల ప్రవర్తనా నియమావళి అమలు (ఎం.సి.సి) రిపోర్ట్ లు ప్రతి రోజూ పంపించాలని అధికారులకు సూచించారు. అన్ని పోలింగ్ కేంద్రాలలో కనీస సౌకర్యాలు కల్పించా లని, ఏ.అర్.ఓలు స్వయంగా పోలింగ్ కేంద్రాలను సందర్శించి కనీస వసతులు పరిశీలించాలని అన్నారు. పోలింగ్ కేంద్రం వద్ద త్రాగు నీరు,వేచి ఉండ టానికి, నీడ కల్పించేలా చర్యలు తీసుకోవాలని అన్నారు.ఓటర్ లకు జడ్.పి.సి. ఈ. ఓ,మున్సిపల్ కమిషనర్ లు ఐ.డి.కార్డులు జారీ చేయాలని సూచించారు.భారత ఎన్నికల సంఘం మార్గదర్శకాల మేరకు ఎన్నికలు విధులు నిర్వహించాలని అన్నారు. ఈ సమావేశంలో స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ శివేంద్ర ప్రతాప్, రెవెన్యూ అదనపు కలెక్టర్ మోహన్ రావు,ఎం.ఎల్.సి. నియోజక వర్గ పరిధి లోని జిల్లాల ఏ.అర్. ఓ.లు పాల్గొన్నారు.

## త్రాగునీటి సమస్యలు తలేత్తకుండా ముందస్తు చర్యలు చేపట్టాలి

### - జిల్లా కలెక్టర్ బి.యం. సంతోష్




**గద్వాల ప్రతినిధి, మేజర్ న్యూస్:** వేసవిలో ప్రజలకు త్రాగునీటి సమస్యలు తలేత్తకుండా ముందస్తు చర్యలు చేపట్టాలని జిల్లా కలెక్టర్ బి.యం. సంతోష్ సంబంధిత అధికారులను ఆదేశించారు. గురువారం కలెక్టర్ కార్యాలయంలోని కాన్ఫరెన్స్ హాలులో అదనపు కలెక్టర్ (స్థానిక సంస్థలు) అపూర్వ చౌహాన్ తో కలిసి మండలాల వారిగా ప్రజలకు అందిస్తున్న త్రాగునీరు పై సంబంధిత అధికారులతో సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ జిల్లా వ్యాప్తంగా అన్ని గ్రామ పంచాయతీలు, మున్సిపల్ పరిధిలో ప్రజలకు త్రాగునీరు (మిషన్ భగీరథ) ద్వారా అందించడానికి ప్రత్యేక ఏర్పాట్లు చేయాలని, ఎక్కడైన నీటి కొరత తలెత్తితే ప్రత్యామ్నాయ ఏర్పాట్లు చేసి ప్రజలకు ఎలాంటి ఇబ్బందులు లేకుండా నిరంతరం తాగునీటిని సరఫరా చేయాలని ఆదేశించారు. తాగునీటి సరఫరాను గ్రామాలలో నిరంతరం అందించాలని, త్రాగునీరుకు ఇబ్బంది లేకుండా బోరు బావులు, హ్యాండ్ పంపుల ముందస్తు మరమ్మత్తులు చేపట్టి పూర్తిస్థాయిలో పనిచేసే విధంగా సిద్ధం చేయాలని అన్నారు. మరమ్మత్తు పనులన్నీ మూడు రోజులలో పూర్తి చేయాలని, అందుకు అవసరమైన గ్రామపంచాయతీ నిధులను వినియోగించుకోవాలని తెలిపారు. పైప్ లైన్లు మోటార్లను కూడా సరిచూసుకోవాలని సూచించారు. ఇట్టి పనులలో నిర్లక్ష్యం తగదని హెచ్చరించారు. ఈ సమావేశంలో మిషన్ భగీరథ ఈఈ ఇంట్రా శ్రీధర్ రెడ్డి, గ్రిడ్ ఈఈ భీమేశ్వరరావు, జిల్లా పరిషత్ సి ఈ ఓ కాంతమ్మ, ఇన్చార్జ్ డిపిఓ వెంకట్ రెడ్డి, ఎంపీడీవో లు, ఎంపిఓ లు, మిషన్ భగీరథ డి ఈ, ఏ ఈ లు పాల్గొన్నారు.

## వీరాంజనేయ స్వామి ఆలయ నిర్మాణ పనులు పరిశీలించిన మాజీ మంత్రి నిరంజన్ రెడ్డి





**వనపర్తి టౌన్, మేజర్ న్యూస్ :** వనపర్తి జిల్లా కేంద్రంలోని పాతబజార్ లో రోడ్డు విస్తరణలో బాగంగా ఆధునీకరిస్తున్న దేవాలయం పనులను మాజీ మంత్రి సింగిరెడ్డి నిరంజన్‌రెడ్డి బి.ఆర్. యస్ నాయకులతో కలిసి గురువారం పరిశీలించారు. గతంలో ఈ గుడి నిర్మాణం కోసం తన సొంత డబ్బులు రూ. 5లక్షలు ఇచ్చారు. కాళికామాత దేవి దర్శనం చేసుకుని ఈ రెండు దేవాలయాల నిర్మాణం కోసం సహకారం అందిస్తానని మాజీ మంత్రి హామీ ఇచ్చారు. నిరంజన్ రెడ్డి వెంట నీలస్వామి, ఎర్ర శ్రీను, బాలస్వామి, రామస్వామి, రవి తదితరులు ఉన్నారు.

## వర్షపాతం సరళితో పంటల సాగు పరిస్థితుపై అంచనా

### - జిల్లా ప్రణాళిక, గణాంక శాఖ అధికారి లక్ష్మయ్య



**లింగాల, మేజర్ న్యూస్:** వర్షపాతం సరళితో అతివృష్టి అనావృష్టి తెలుసుకొని పంటల సాగు పరిస్థితులపై అంచనాకు రావడానికి వర్షపాత నమోదు ప్రక్రియ దోహదపడుతుందని జిల్లా ప్రణాళిక మరియు కణంక శాఖ అధికారి లక్ష్మయ్య అన్నారు. గురువారం వార్షిక తనిఖీల్లో భాగంగా మండల కేంద్రమైన లింగాలలోని తాసిల్దార్ కార్యాలయంలో గల వర్షపాత నమోదు కేంద్రాన్ని సందర్శించారు. వర్షపాతం నమోదు చేసే పరికరాలు సరిగా ఉన్నాయో లేదో పరిశీలించి తగు సూచనలు చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రతి మండల కేంద్రం లో వర్షపాతం నమోదు చేసే పరికరాలు తహశీల్దార్ కార్యాలయంలో ఉంటాయన్నారు. వర్షం పడినప్పుడు ప్రతి మండలానికి గణాంక అధికారి పరిశీలించి జిల్లా కార్యలయానికి తగు రిపోర్టు చేస్తారన్నారు. వర్షపాత నమోదు వల్ల వ్యవసాయ రంగానికి ఎంతో ప్రయోజనకరమని దాని అనుగుణంగానే రైతులు సాగుకు ఉపక్రమిస్తారని అన్నారు. వర్షపాతం రిపోర్ట్ అనుగుణంగా ప్రభుత్వం వ్యవసాయరంగం పై ప్రణాళికలను రూపొందించి అమలు చేస్తుందని తెలిపారు. కార్యక్రమంలో డిప్యూటీ ఎస్ఓ ఉదయ్ కుమార్, ఎంపిఎస్ఓ సైదా నాయక్, ఎన్ఆర్ఐ అనిల్ కుమార్ తదితరులు పాల్గొన్నారు.

## ప్రధాన రహదారికి ప్రమాదకరమైన గుంతలు




**నారాయణపెట్ మేజర్‌న్యూస్:** నారాయణపేట జిల్లా కేంద్రం నుండి వాయ దామరగిద్ద , ఇటు యానగుంది. అటు మద్దూరు కి వెళ్లే ప్రధాన రహదారి కి అక్కడక్కడ గుంతలు ఏర్పడుతున్నాయి. పల్చటి పొరల రంగు వేయినట్లు బిటి రోడ్ మంధం కనీసం అర్ అండ్ బి అధికారుల అణుగునల మేరకు వేసినట్లు యెక్కడ కనిపించడం లేదు. తేలిక పాటి వాహనాల రాక పోకలకే రోడ్ కి గుంతలు పడి తార్ రోడ్ కి తారల గుంతలు మొలుస్తున్నాయి. ఎన్నో పోరాటాలు, ధర్నాలు, రాస్తోరోకులు, ప్రమాదాల మధ్య, ఆలస్యంతో, నిర్లక్ష్యంగా వేసిన రోడ్డు కొన్నాళ్లకే గుంతలు ఏర్పడుతున్నాయి. రోడ్డు ఎప్పుడు వేశారు. ఎంత బడ్జెట్ ఖర్చు తో చేశారు. ఎప్పుడు ముగించేశారు. ఎవరి హయంలో ఏ స్కీంలో రోడ్డు సాంక్షన్ అయిందో రోడ్డు కాంట్రాక్టర్ ఎవరు పని చేయించారు. రోడ్డుకు సంబంధించిన నాణ్యత, కొలతలు, దూరం, వివరాల సూచిక బోర్డు ఎక్కడ పెట్టలేదు. అలాగే రోడ్డు మలుపుల దగ్గర సూచికలు , వాహనాల ప్రమాదాలు జరగకుండా వాహనాదారులకు రోడ్డు హెచ్చరికలు చూపిస్తూ ఎక్కడ బోర్డ్ ల ఏర్పాటు చేయలేదు. ప్రజలు రోడ్ దాటే ప్రదేశాల్లో ప్రమాదకర ప్రదేశాలలో జీబ్రా క్రాసింగ్ వద్ద చరాలు వేయలేదు, రోడ్ ఎక్కడా కనీసం స్పీడ్ లిమిట్ బోర్డ్ కూడా పెట్టలేదు, గతంలో ఎన్నో ప్రమాదాలు జరిగిన అధికారులు తగు జాగ్రతలు తీసుకోని ప్రమాదకర ప్రదేశాలను గుర్తించలేదు. ఇప్పటికైన అధికారులు మెల్కోనకుంటే ముందు ముందు చిన్న చిన్న గుంతలు రేపు పెద్ద గోతులుగా మారే అవకాశాలు తప్పవు అంటూ అభిప్రాయ పడుతున్నారు ప్రయాణికులు.

## క్యాంప్ రాజకీయాల జోరు

(మొదటి పేజీ తరువాయి)

ఎమ్మెల్సీ ఓటర్లకు భారీగానే డిమాండ్ పెరిగింది. రాజకీయ ఒత్తిడిలు ఆర్థిక బలంతో ఇరు పార్టీల అభ్యర్థులు నువ్వా నేనా అంటు ఎన్నికల రణరంగంలో దిగారు. మన్నె జీవన్ రెడ్డి కాంగ్రెస్ తరపున ఎమ్మెల్సీగా పోటీ బడుతుండగా నవీన్ రెడ్డి టిఆర్‌యస్ తరపున పోటీలో ఉన్నారు. ఓటర్లను గాలం వేసే దిశగా క్యాంప్ రాజకీయాలు జోరందుకున్నాయి. అయితే గత 10 రోజులుగా ఉమ్మడి మహబూబ్‌నగర్ జిల్లాలో చాలా చోట్ల స్థానిక సంస్థల ప్రజా ప్రతినిధుల్లో టిఆర్‌యస్‌ను ఆయోమయానికి గురిచేసి కాంగ్రెస్ పార్టీలో చేరడంతో ఎమ్మెల్సీ ఎన్నికల్లో ఎవరు గెలుస్తారు అనే విషయం చర్చనియాంశం అయింది.

## పశువులకు గాలి కుంటు టీకాలు వేయించాలి



**వెల్దండ :** రైతులు తమ పశువులకు తప్పని సరిగా ప్రభుత్వం ద్వారా అందిస్తున్న గాలి కుంటు వ్యాధి నిరోధక టీకాలు వేయించాలనీ వెల్దండ మండల పశు వైద్యాధికారి శ్యాంసుందర్ అన్నారు. గురువారం వెల్దండ మండల కేంద్రంలోని రైతుల పశువులకు గాలి కుంటు వ్యాధి నిరోధక టీకాలు వేశారు. ఈ కార్యక్రమంలో రైతులు, పశువైద్య సిబ్బంది నరేష్ రెడ్డి, రియాజ్,వెంకన్న, నరసింహ, ఫణిందర్ రెడ్డి, శ్రీను, గోపాలమిత్రలు బాలు, మొగులయ్య, సాయిబాబా, విజేందర్ , విశాల్ తదితరులు పాల్గొన్నారు.

## హలో వికలాంగ చలో విశాఖ

## గోడపత్రికను ఆవిష్కరించిన చైర్మన్



**అచ్చంపేట మేజర్‌న్యూస్:** ఈనెల 23,24 తేదీల్లో విశాఖపట్నంలో జరగబోయే వికలాంగుల హక్కుల చట్టం జాతీయ మహాసభ సదస్సును విజయవంతం చేయాలని కోరుతూ దివ్యాంగులు చేపట్టిన హలో దివ్యంగా చలో విశాఖ మేమెంతో మాకు అంతే అన్న నినాదంతో చేపట్టిన హలో దివ్యంగా చలో విశాఖ గోడపత్రికను గురువారం పట్టణంలో మున్సిపల్ చైర్మన్ అడ్డలో నరసింహారావు మరియు 13వ వార్డు కౌన్సిలర్ అంతటి శివ ఆవిష్కరించారు. వికలాంగుల హక్కుల చట్టం చేసే వ్యాప్తంగా అమలు చేయాలని కేంద్ర ప్రభుత్వ పెన్షన్ వాటా 6000 రూపాయలు పెంచుతూ, ఉద్యోగాలలో నాలుగు శాతం రిజర్వేషన్లు, అమలు చేయాలని డిమాండ్ చేస్తున్నామని దివ్యాంగులు తెలిపారు.

## వాల్మీకి కార్పొరేషన్ ఏర్పాటుకై ఎమ్మెల్యేకు వినతి



**చిన్న చింతకుంట, మేజర్ న్యూస్ :** తెలంగాణ రాష్ట్రంలోని వాల్మీకుల ఆర్థికంగా ఎదిగేందుకు రాష్ట్ర ప్రభుత్వం వాల్మీకి కార్పొరేషన్ ఏర్పాటు చేయాలని గురువారం స్థానిక ఎమ్మెల్యే జి మధుసూదన్ రెడ్డికి వాల్మీకి సేవా సంఘం నాయకులు వినతిపత్రాన్ని అందజేశారు .ఈ సందర్భంగా నేతలు మాట్లాడుతూ ఎన్నో ఏండ్లుగా ఎస్టీ సాధనకై వాల్మీకి నాయకులు పోరాటం చేస్తున్న గత ప్రభుత్వం హామీ ఇచ్చి మోసం చేసిందని నేతలు విమర్శించారు ప్రస్తుత ప్రభుత్వం వాల్మీకి కులస్తులను ఎస్టీ జాబితాలో చేర్చేలా చర్యలు తీసుకోవాలని వారు కోరారు .రాష్ట్ర ప్రభుత్వం అన్ని కులాలకు కార్పొరేషన్లు ఏర్పాటు చేసి వాల్మీకుల కార్పొరేషన్ మరిచారని ప్రభుత్వం వాల్మీకి కార్పొరేషన్ ఏర్పాటు చేయాలని వాల్మీకి సంఘం నాయకులు వినతిపత్రంలో పేర్కొన్నారు.వినతి పత్రం అందజేసిన వారిలో వాల్మీకి సేవా సంఘం నాయకులు రాచాల శ్రీనివాసులు, వడ్డేమాన్ రాము, ఆంజనేయులు వెంకట్ రాములు, జానకి రాములు, శేఖర్ ,బాబు, బాలస్వామి, నాగన్న ,స్వామి ,విక్రమ్, వెంకటన్న తదితరులు ఉన్నారు.

## వంశన్న గెలుపు ఖాయం అంటున్న టీపీసీసీ కో ఆర్డినేటర్ దారా భాస్కర్



**నవాబ్‌పేట మేజర్ న్యూస్:** రాబోయే పార్లమెంట్ ఎన్నికల్లో మహబూబ్‌నగర్ నుండి కాంగ్రెస్ పార్టీ అభ్యర్థిగా పోటీచేయ బోతున్న డా.వంశీచంద్ రెడ్డి బారి మెజారిటీతో గెలుస్తారని టీపీసీసీ కో ఆర్డినేటర్ దారా భాస్కర్ ధీమా వ్యక్తం చేశారు. గత పది సంవత్సరాల నుండి దేశాన్ని, తెలంగాణా రాష్ట్రాన్ని దోచుకొని, అన్ని వర్గాల ప్రజలను మోసం చేసి, కార్పొరేట్ వ్యక్తులకు తొత్తులుగా మారిన బీజేపీ, బీఆరెస్ పార్టీలకు ఓట్లు అడిగే నైతిక హక్కు లేదు అని అభిప్రాయం పడ్డారు. కాంగ్రెస్ పార్టీ మిగులు బడ్జెట్ తో తెలంగాణ రాష్ట్రాన్ని ఇస్తే కల్వకుంట్ల కుటుంబం ప్రజా ధనాన్ని దోచుకొని రాష్ట్రాన్ని అప్పుల కుప్పగా మార్చారు. అదే విదంగా పేద ప్రజల, ఎస్సి, ఎస్టీ లా భూములు లాక్కొని ఏ ఆధారం లేకుండా చేసిన బీఆరెస్ పార్టీకి అసెంబ్లీ ఎన్నికల్లో బుద్ధి చెప్పినట్టు, ఎంపీ ఎన్నికల్లో కూడా తెలంగాణ ప్రజలు ఒక్క సీటు కూడా గెల్పించకుండా తగిన రీతిలో బుద్ధి చెప్తారని అన్నారు.

## ఆస్పత్రిలో చికిత్స పొందుతున్న యంపీటీసీ భాగ్యశ్రీ పరామర్శించిన ఎంఎల్ఏ అనిరుద్ రెడ్డి



**నవాబ్‌పేట మేజర్ న్యూస్:** మండల పరిధిలోని అమ్మాపుర్ ఎంపీటీసీ భాగ్యశ్రీ గత కొంతకాలంగా అనారోగ్యంతో బాధ పడుతూ మహబూ బ్నగర్ జిల్లా కేంద్రం లోని ఎంవీఎస్ ఆసుపత్రిలో చికిత్స పొందుతున్న విషయం తెలుసుకున్న జడ్చర్ల శాసనసభ్యులు జనంపల్లి అనిరుధ్ రెడ్డి గురువారం ఆసుపత్రిలో ఆమెను పరామర్శించి ఆమె ఆరోగ్య యోగక్షేమాలు అడిగి తెలుసుకున్నారు. మెరుగైన వైద్యం అందించాలని వైద్యులకు సూచించారు.ఈ సందర్భంగా ఆయన వెంట మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు రాంచంద్రయ్య యూత్ కాంగ్రెస్ మండల అధ్యక్షుడు రాజశేఖర్ మహిళా అధ్యక్షురాలు మీనాక్షి నర్సింహులు బంక మల్లేష్ శ్రీహరి తదితరులు ఉన్నారు.

## బిఎస్‌కేశవ్ కాంగ్రెస్ పార్టీలో చేరినందుకు కాంగ్రెస్ పార్టీకే మరింత బలం చేకూరింది



**గద్వాల మేజర్‌న్యూస్:** గద్వాల మున్సిపల్ చైర్మన్ బిఎస్ కేశవ్ మరియు 16 మంది కౌన్సిలర్స్‌తో కాంగ్రెస్ పార్టీలో చేరినందుకు మర్యాద పూర్వ కంగా బిఎస్ కేశవ్ స్వగృ హం నందు. కాంగ్రెస్ పార్టీ జిల్లా అధికార ప్రతినిధి యంసి. నందు మరియు ప్రభాకర్ కలిసి శుభాకాంక్షలు చెప్పడం జరిగింది బిఎస్ కేశవ్ 16 మంది కౌన్సిల ర్స్‌తో కాంగ్రెస్‌పార్టీలో చేరినందు కు గద్వాల నియోజ కవర్గంలో 90% రాజకీయ రూపు రేఖలే మారాయని చెప్పవచ్చు. కాంగ్రెస్ పార్టీ జిల్లా అధికార ప్రతినిధి ఎంసి నందు మాట్లాడుతూ గద్వాల నియోజ కవర్గంలో బహుజనులకు మరియు కాంగ్రెస్ కార్యకర్తలకు నాయకులకు బలమైన బూస్ట్ ను ఇచ్చినట్లగా అయింది. ఎందుకంటే తెలంగాణ రాష్ట్ర రాజకీయాలు వేరు మన గద్వాల నియోజకవర్గ రాజకీ యాలువేరు గతంలో ఎమ్మెల్యే ఎలక్షన్లప్పుడు ఎక్కడ లేని విధంగా గద్వాలలో రెండు పార్టీలు అంతర్గతంగా ఒక్కటై కూడా 7000 మెజార్టీతో ఎమ్మెల్యే పదవినీ గెలవడం జరిగిం ది. నాదృష్టోలో అధి గెలుపుకాదు అందుకే బహుజనులు అందరూ రాజకీయ విషయంలో ఒక్క తాటిపైకి రావాల్సిందిగా కోరుచున్నాము. ఒకవేళ పొరపాటున బహుజన వాదానికి అదే ఎమ్మెల్యే పదవికి 7000 మెజార్టీ వాస్తే కచ్చితంగా రాజీనామా చేపించి మళ్ళీ ఆత్మగౌరవం కోసం మళ్ళీ ఎమ్మెల్యే పదవికి పోటీ చేపించేవాల్లం అన్న సంగతి కొంత మంది అగ్రవర్ణాల నాయకులు గుర్తుంచుకోం డి. గద్వాలలో బహుజన నాయకత్వం కాంగ్రెస్ తోనే సాధ్యమైతుంది అందుకే మరొక్కసారి హృదయపూర్వకంగా బిఎస్.కేశవ్‌కిఅభినందనలు తెలియజేస్తున్నాము.

## లింగాయత్ లింగ బలిజ బలోపేతం కోసం కృషి చేద్దాం

### - లింగాయత్ లింగ బలిజ ఉమ్మడి జిల్లా సంఘం అధ్యక్షులు శివకుమార్ పిలుపు

### - లింగాయత్ లింగ బలిజ బాలానగర్ మండల కమిటీ ఏకగ్రీవ ఎన్నిక



**బాలానగర్ మేజర్ న్యూస్ :** సమాజంలో లింగాయత్ లింగ బలిజల పాత్ర ఎంతో ఉందని, లింగాయత్ కులస్తుల బలోపేతం కోసం కృషి చేద్దామని లింగాయత్ లింగ బలిజ ఉమ్మడి జిల్లా కమిటీ ఇన్చార్జి కొండ వీరన్న పిలుపునిచ్చారు. గురువారం ఈ మేరకు లింగాయత్ లింగ బలిజ ఉమ్మడి జిల్లా కమిటీ ఇన్చార్జి కొండ వీరన్న, మహబూబ్నగర్ గౌరవ అధ్యక్షులు సిద్ధి లింగం, జిల్లా అధ్యక్షులు శివకుమార్, కార్యదర్శి వినోద్ కుమార్, కోశాధికారి చంద్రశేఖర్ తదితరుల సమక్షంలో లింగాయత్ లింగ బలిజ మండల నూతన గౌరవ అధ్యక్షునిగా శరణయ్య, అధ్యక్షులుగా రాఘవేందర్, ప్రధాన కార్యదర్శిగా మహేష్, కోశాధికారిగా బసవరాజ్ తదితరుల కమిటీని ఏకగ్రీవంగా ఎన్నుకోవడం జరిగిందని తెలిపారు. అనంతరం మండలం మహిళా కమిటీ గౌరవ అధ్యక్షురాలుగా రాజేశ్వరి, అధ్యక్షురాలిగా సునీత, ప్రధాన కార్యదర్శిగా మమత, కోశాధికారిగా వసంత తదితర కమిటీ సభ్యులను మహిళ విభాగం జిల్లా అధ్యక్షురాలు నాగశ్రీ, ప్రధాన కార్యదర్శి శ్రీదేవి తదితరుల సమక్షంలో ఏకగ్రీవంగా ఎన్నుకోవడం జరిగిందని తెలిపారు. ఈ సందర్భంగా నూతనంగా ఎన్నికైన అధ్యక్షులు మాట్లాడుతూ.. లింగాయత్ లింగ బలిజ వర్గం ఎదుర్కొంటున్న సమస్యలను ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్లడంతో పాటు లింగాయతుల అభ్యున్నతి కోసం పాటుపడుదామని తెలిపారు. అనంతరం నూతనంగా ఎన్నికైన కమిటీ సభ్యులను శాలువాలతో ఘనంగా సత్కరించారు.

## సామాజిక న్యాయం వైపు రేవంత్ రెడ్డి ప్రభుత్వం అడుగులు వెయ్యాలి

### - లేదంటే పార్టీ మనుగడకు ప్రమాదమే!



ఐజ మేజర్‌న్యూస్: జోగులాంబ గద్వాల జిల్లా ఐజ మండలంలో గురువారం ప్రెస్ నోట్ ద్వారా ఎం ఎస్ పి జిల్లా కన్వీనర్.ఎమ్మార్పీఎస్ మాజీ జిల్లా అధ్యక్షుడు రాజు మాదిగ మాట్లాడుతూ కాంగ్రెస్ పార్టీ అంటే బడుగు బహీనవర్గాలకు వర్గాలకు ఒక నమ్మకం కలిగి ఉంది.ఇందిరమ్మ రాజీవ్ గాంధీ సోనియాగాంది. రాహుల్ గాంధీలపై అపారమైన నమ్మకం. గౌరవం ఇక్కడి బలహీన వర్గాల ప్రజల్లో ఉన్నదీ కాబట్టే తెలంగాణాలో అధికారం కట్టబెట్టారు అదీ మరచి. నేడు రేవంత్ రెడ్డి ప్రభుత్వం బడుగు బలహీవర్గాలకు ముఖ్యంగా మాదిగ సామాజిక వర్గాన్ని అనిచి వేత ధోరణినీ అవ లంబిస్తు. అదికార దాహంతో ముందుకు అడుగుల వెయ్యడం శోచనీయం. ఎందుకంటె....దోర పోకడలతో తమ పాలనను కొనసాగించిన కెసీఆర్‌ను ఈ రోజు గద్దె దించి. వారి పార్టీకి మనుగడ లేకుండా చేసిన విషయంలో మెజార్టీ మాదిగల పాత్ర కీలకమైనది అన్న విషయాన్నీ రేవంత్ రెడ్డి ప్రభుత్వం దృష్టిలో పెట్టుకోవాల్సిన అవసరం ఎంతైనా ఉన్నది.రేవంత్ రెడ్డి ముఖ్య మంత్రి కాక ముందు అనేక సందర్భాల లో. సామాజిక న్యాయం గురించి గొప్పగా మాట్లాడారు.గద్దె నెక్కిన తర్వాత సామాజిక న్యాయాన్ని మరచి పోయి. జనాభా దామాషా ప్రకారం ఎంపీ టిక్కెట్లు ఇవ్వకుండా మాలమాదిగల మధ్య చిచ్చు పేట్టి... చలి కాచు కోవడం దురదృష్టకరం. అంతే కాదు. మా దళిత బిడ్డా కాంగ్రెస్ పార్టీ జాతీయ అధ్యక్షుడు శ్రీ మల్లీ కర్జున్ కర్గే (మాల) దళిత డిక్లరేషన్ సభ లో సామాజిక న్యాయం కాంగ్రెస్ తోనే సాధ్యం. అన్నీ వర్గాలను సమానంగా చూస్తాం అనీ ప్రగడ్బలు పలికి..నేడు తెలంగాణా రాష్ట్రంలో తమ తోటి సామాజిక వర్గాన్ని (మాదిగ) రాజకీయంగా అణిచి వేసే కుట్రలు పన్ను తూ సోనియా గాంధి.. రాహుల్ గాంధీ ని తప్పుదోవ పట్టిస్తూ... తమ సామాజిక వర్గానికీ (మాల) పెద్ద పీట వేసుకోవడం అనేది నీచమైన సంస్కృతి. ఇలాంటి విధానాలు కాంగ్రెస్ పార్టీ మనుగడకు ప్రమాదమే తప్పా మరోకటి లేదు. నిజంగా మల్లీ కార్జున్ కార్గే కి చిత్త శుద్ది ఉంటే ఈ రోజు తెలంగాణ రాష్ట్రంలో ఎస్సీ రిజర్వుడ్ ఎంపీ సెగ్మెంట్ లలో ఎందుకు సామాజిక న్యాయాన్ని పాటించలేదు. మాదిగ సామాజిక వర్గాన్ని తొక్కి వేసి.తమ కులానికి పెద్ద పిట ఎందుకు వేయాల్సి వచ్చింది. అనేది మల్లీ కర్జున కార్గే మరియు తెలంగాణా కాంగ్రెస్ పార్టీ ముఖ్యంగా.రేవంత్ రెడ్డి. బట్టి విక్రమార్కులు మాదిగలకు సమాధానం చెప్పాలి అధికారంలో కి రాక ముందు కెసీఆర్ దీ కుటుంబ పాలన అని మాట్లాడిన కాంగ్రెస్ పెద్దలు ఇప్పుడూ బట్టి విక్రమార్క ది. ఏ పాలనా?.ఇతరులు చెస్తే వ్యబిచారం. బట్టీ చేస్తే సంసారం ఎట్లా అవుతుంది.? కాంగ్రెస్ పార్టీ సమధానం చెప్పాలి. కెసీఆర్ ప్రభుత్వంలో దొరల ఆదిపత్యం నడుస్తుంది. జనాభా దామాషా ప్రకారం మంత్రి పదవులు ఇవ్వకుండా తమ సామాజిక వర్గానికీ ఎక్కువ మందికి మంత్రి పదవులు కట్ట బెట్టారు. దోర పోకడలతో తన పాలనా కొనసాగిస్తున్నారు. అంటూ ప్రతి పక్ష నాయకుడిగా అనేక సందర్భాలలో మాట్లాడిన ముఖ్య మంత్రి రేవంత్ రెడ్డి మీ.ప్రభుత్వంలో పాటించిన సామజిక న్యాయం ఏమిటో తెలంగాణ సమాజానికి చెప్పాలి.నీ పాలనా లోనే. ఒక సామాజిక వర్గానికి రాజకీయంగా అన్యాయం జరుగుతుంటే ఎందుకు నోరు మెదపడం లేదు. నీతులు పక్క వారికే నా? మనకు వర్తించవా?లిముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి మాదిగల కు సమధానం చెప్పాలి. మరీ ముఖ్యంగా.1996సంవత్సరం నుండి. ఇప్పటి వరకు కూడా మాదిగ సామజిక వర్గం ప్రతీనిధ్యం వహిస్తున్నా నాగర్‌కర్నూల్ పార్లమెంట్ సెగ్మెంట్ లో మాదిగల కు ఎందుకు అవకాశం లేకుండా కుట్ర పన్నారో కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు ముఖ్య మంత్రి రేవంత్ రెడ్డి.మాదిగ సామజికవర్గానికి సమధానం చెప్పి తీరాలి.ఇదేదో మేము మా తోటి మాల సోదరుల కు వ్యతిరేకం అన్నట్లు గా మేము అడగడం లేదు. రాజ్యాంగం ప్రకారం. ఎవరి జనాభా దామాషా ప్రకారం వారికీ రాజకీయ అవకాశాలు కల్పించాలి అన్నదే. మా ఉద్యేశం తప్పా మరోకటి లేదు.మాల. మాదిగ మధ్య చిచ్చు పెట్టే విధానాన్ని మేము వ్యతిరేకిస్తాం తప్పా మరోకటి లేదు.కాబట్టి కాంగ్రెస్ పార్టీ. తమ తప్పిదాల ను గ్రహించి సామజిక న్యాయాన్ని పాటించి పార్లమెంట్ ఎన్నికలలో అభ్యర్థుల ను నిలబెట్టాలని డిమాండ్ చేస్తున్నాం.లేదంటే. మాదిగల వ్యతిరేకత ఏ విదంగా ఉంటుందో రుచి చూడల్సి వస్తుంది.

## ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో అంతర్జాతీయ అటవి దినోత్సవం




**గద్వాల ప్రతినిధి, మేజర్ న్యూస్:** స్థానిక మహారాణి ఆదిలక్ష్మి దేవమ్మ ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ షేక్ కలందర్ బాషా అధ్యక్షతన, వృక్షశాస్త్రం విభాగం వారి ఆధ్వర్యములో " అంతర్జాతీయ అటవి దినోత్సవం" గురువారం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా కళాశాల ప్రిన్సిపాల్ మాట్లాడుతూ అన్ని రకాల అడవుల ప్రాముఖ్యతను సరిస్కరించుకుని వాటిపైన అవగాహన కల్పించి, చెట్ల పెంపకం ప్రచారాల వంటి అడవులు, చెట్లుతో కూగిన కూడిన కార్యకాలాపాలను నిర్వహించడానికి స్థానిక, జాతీయ, అంతర్వాతయ ప్రయత్నాలను చేపట్టాలన్నారు. అటవీ నిర్మూలనకు వ్యతిరేకంగా జరిగే పోరాటానికి కొత్త సాకేతిక పురోగతులు అవసరం అని తెలిపారు. అలాగే జోగులాంబ గద్వాల జిల్లా ఫారెస్టు సెక్షనల్ ఆఫీసర అబ్బుల్ వాజీద్ మాట్లడుతూ అటవుల నియమనిబంధనాలు, సంరక్షణ, అటవుల ప్రాముఖ్యతను గూర్చి సమగ్రమంగా వివరించారు. ఈ కార్యక్రమానికి కళశాల వైస్ ప్రిన్సిపాల్ డా. శ్రీపతినాయుడు, లవీనమంజుల, బీట్ ఆఫీసర్ శ్వేత, వృక్షశాస్త్ర విభాగం అధ్యాపకులు డా. కరుణాకర్, నాగేందర్ తదితరులు పాల్గొన్నారు.

**NOTICE TO R-5**
**IN THE COURT OF THE SENIOR CIVIL JUDGE AT MAHBUBNAGAR**
**I.A. No.30 of 2020 & I.A. No.31 of 2020 (U/s 5 limitation)**
**In**
**I.A.No.138 of 2013 & I.A.No.139 of 2013(final decree & Appointment of advocate ptn)**
**In**
**O S No. 13 Of 1985**

Between:-
Gajula Sivadarsanamma died LRs C.Amarendra prabha and others
… Petitioners/LRs of petitioners/Plaintiffs
AND
Gande Bheemalingamma died LRs and others
…. Respondents /Respondents/Defendants

To,
5. Komma Ramesh S/o Lingappa, aged: 58 years, Occ: Agcl, R/o H.No: 8-5-25/2, Teachers colony, Mahabubnagar

Whereas the above named petitioners has filed for condone delay of 440 days in filing the petition under Order 22 Rule 4 CPC to add You & R6 due to death of R.2/Komma Jayamma in I.A. No.30 of 2020 & I.A. No.31 of 2020 (U/s 5 limitation). You here by noticed to appear in the above Hon'ble court in person or by a pleader on the 02-04-2024 at 10.30 AM to answer the petitions, failing which the petitions will be disposed of EXPARTE.

(By the order of the court)
Date: 20-03-2024.
C.RAJENDER KUMAR
Advocate
"Gora Chamber of Law"
Mahabubnagar. Cell: 9396311345

## పాల బిల్లుల కోసం పాడి రైతుల ఆందోళన



**వెల్దండ :** మండల పరిధిలోని పోతేపల్లి గ్రామంలో విజయ పాల కేంద్రం లో పాలు పోస్తున్న రైతులు పాల బిల్లులను అందజేయాలని డిమాండ్ చేస్తూ గురువారం ఆందోళన చేశారు. గత రెండు నెలలుగా ఉన్న పెండింగ్ బిల్లులు వెంటనే చెల్లించాలని కోరారు. పాలశీతలీకరణ కేంద్రం ఆవరణలో ఆందోళన చేపట్టిన రైతులు మాట్లడుతూ విజయ డైరీ తమకు సకాలంలో డబ్బులు చెల్లించకపోవడంతో వేసవిలో పశుపోషణ ఇందుకరంగా మారిందని ఆవేదన వ్యక్తం చేశారు. విజయ డైరీ డిడి ని కలిసి 10 రోజుల్లో డబ్బులు వచ్చేవిధంగా డిడి, మేనేజర్‌తో మాట్లాడి రైతులకు బిల్లు అందజేసేందుకు కృషి చేస్తానని గ్రామ విజయ డైరీ చైర్మన్, కార్యదర్శి, సిబ్బంది హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో విజయ డైరీ రైతులు పాల్గొన్నారు.

## పేదజోగినీలకు నిత్యవసర సరుకుల పంపిణీ



**గద్వాల ప్రతినిధి, మేజర్ న్యూస్:** ఓయమ్ ఐ ఎఫ్ (ఆపరేషన్ మెరిసి ఇండియా ఫౌండేషన్) ఆధ్వర్యం లో పేదజోగినీలకు ఒంటరి స్త్రీలకు నిత్యవసర సరుకులను గురువారం పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో సంస్థ ప్రాజెక్టు డైరెక్టర్ డాక్టర్ బేరిల్, ప్రాజెక్ట్ మేనేజర్ ఏంజెల డెవిస్, సాంసోన్, జిల్లా కోఆర్డినేటర్స్ హాజమ్మ, నారాయణ, మండల కోఆర్డినేటర్ అనురాధ, హెల్త్ వర్కర్స్ పాల్గొన్నారు.

## రైతు సదస్సును జయప్రదం చేయండి



**వడ్డేపల్లి మేజర్‌న్యూస్:** ఈ నెల 23న భగత్ సింగ్ వర్ధంతి సందర్భంగా రైతుల సమస్యలను పరిష్కరించే దిశగా హైదరాబద్ సుందరయ్య విజ్ఞాన కేంద్రంలో నిర్వహిస్తున్న రైతు సదస్సును విజయవంతం చేయాలని తెలంగాణ రైతాంగ సమితి రాష్ట్ర ప్రధాన కార్యదర్శి గోపాల్ శాంతినగర్ నందు గురువారం పిలుపునిచ్చారు. (ప్రధాన డిమాండ్లు )సాదా కాగితాల ద్వారా కొన్న 15, లక్షల రైతుల భూములకి వెంటనే పట్టాలివ్వాలి. ఎంఎస్, స్వామి నాథన్ సిపారసులు అమలు చేసి డబ్ల్యూ టి ఓ నుండి బయటికి రావాలి. రైతులకు ఇచ్చిన హామీలను అమలు చేయాలి. ఈ కార్యక్రమంలో ప్రొఫెసర్ జి హరగోపాల్, అల్తాఫ్, జానయ్య, జర్నలిస్ట్ పాశం యాదగిరి, ఆర్ ఎస్ వి కన్నెగంటి రవి రైతు సంఘము నాయకులు తుమ్మలపల్లి గోపాల్ రెడ్డి, మహిళా సంఘము నాయకురాలు నాగమణి,శాంతినగర్ దేవేంద్ర, రామాపురం రాముడు, రాజోలి వీరన్న, కలుకుంట్ల మల్లన్న,అంబేద్కర్ సంఘము నాయకులు శాంతినగర్ లాజర్,జులేకల్ బిచ్చన్న, పాలమూరు అధ్యయన వేదిక జిల్లా కో కన్వీనర్ డి. హనుమంతు గారలు రైతులందరు అధిక సంఖ్యలో పాల్గొని జయప్రదం చేయాలని పిలుపు నిచ్చారు.

## ఎస్సీ కార్పొరేషన్ చైర్మన్ గా నియమితులైన ప్రీతం కు సన్మానం



**గోపాలపేట మేజర్ న్యూస్ :** ఎస్సీ కార్పొరేషన్ చైర్మన్ గా నియమితులైన నాగరి గారి ప్రీతం కు హైదరాబాద్ గాంధీభవన్లో సన్మాన కార్యక్రమం చేశారు ఈ కార్యక్రమంలో వనపర్తి జిల్లా ఎస్సీ సెల్ చైర్మన్ కొంకి వెంకటేష్ రేవల్లి మండల ఎస్సీ సెల్ అధ్యక్షుడు నాగ శేషు గణపురం మండల ఎస్సీ సెల్ అధ్యక్షులు యాదగిరి పెద్దమందడి మండల ఎస్సీ సెల్ అధ్యక్షుడు గట్టు దయాకర్ గోపాలపేట మండల సోషల్ మీడియా కోఆర్డినేటర్ ప్రవీణ్ కుమార్ తదితరులున్నారు.

# ప్రైవేట్ క్లినిక్ పై జిల్లా వైద్య అధికారుల ఆకస్మిక తనిఖీ

### - తాత్కాలికంగా ఉషా క్లినిక్ మూసివేత







**ఐజ మెజర్‌న్యూస్:** వెంకటాపురం గ్రామంలో గురువారం జిల్లా ఉప వైద్య ఆరోగ్య శాఖ అధికారి డాక్టర్. సిద్ధప్ప డాక్టర్ జి.స్రవంతి ప్రోగ్రాం ఆఫీసర్ మాత శిశు సంరక్షణ అధికారి వెంకటపురం గ్రామం, ఐజ మండలంలో ఉషా క్లినిక్‌ని ఆకస్మికంగా తనిఖీ చేశారు. ఈ ఉషా క్లినిక్‌ని ఎం తిమ్మారెడ్డి ఆర్.ఎం.పి నిర్వహిస్తున్నారు, ఈ ఉష క్లినిక్, తెలంగాణ రాష్ట్ర క్లినికల్ ఎస్టాబ్లిష్మెంట్ యాక్ట్ -2010 , రూల్స్-2011 ప్రకారం రిజిస్ట్రేషన్ చేసుకోలేదు, అంతేకాకుండా ఈ క్లినిక్ నందు ఏం తిమ్మారెడ్డి ఆర్.ఎం.పి గర్భిణీలకు, బాలింతలకు చిన్నపిల్లలకు ట్రీట్మెంట్ చేస్తున్నాడు అంతేకాకుండా యాంటీబయాటిక్ మందులు స్థిరాయుడు మందులు, పెయిన్ కిల్లర్ మెడిసిన్స్, సిరప్పు, గ్లూకోజ్ బాటిల్స్ , ఫిజిషియన్ శాంపుల్ మందులు (%చీశీ టశీ ఖ్రీవ%) , నేబిలైజర్ మిషన్, ,గర్భం దాల్చిందా లేదా నిర్ధారించే కీట్స్, ప్రవేట్ హాస్పిటల్ కి రెఫర్ చేసే రెఫరల్ స్లిప్స్, జిల్లా అధికారులు పరిశీలించడం జరిగింది అందువల్ల ఉషక్లినిక్‌ని తాత్కాలికంగా మూసి వేయడం జరిగిందనీ అదికారులు తెలిపారు. ఇట్టి తనిఖీలో జిల్లా అధికారులతో పాటు జిల్లా వైద్య ఆరోగ్యశాఖ వైద్య సిబ్బంది కె. మధుసూదన్ రెడ్డి, నర్సయ్య పాల్గొనడం జరిగింది.

## పరీక్షా కేంద్రాలను సందర్శించిన జిల్లా కలెక్టర్ పి .ఉదయ్ కుమార్

**నాగర్‌కర్నూల్, మేజర్‌న్యూస్:** సజావుగా సాగుతున్న పదోతరగతి పరీక్షల కేంద్రాన్ని సందర్శన, విద్యార్థులకు ఎటువంటి ఇబ్బందులు లేకుండా పరీక్షలు నిర్వహించాలి, నాగర్ కర్నూల్ జిల్లా కలెక్టర్ పి.ఉదయ్ కుమార్, జిల్లాలో పదవ తరగతి పరీక్షలు జరుగుతున్న నేపథ్యంలో గురువారం నాగర్ కర్నూల్ జిల్లా, పెద్దకొత్తపల్లి మండల కేంద్రంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో కొనసాగుతున్న రెండు పరీక్ష కేంద్రాలను జిల్లా కలెక్టర్ పి.ఉదయ్ కుమార్,ఆకస్మికంగా తనిఖీ చేశారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ పి.ఉదయ్ కుమార్, పరీక్ష కేంద్రంలోకి వెళ్లి పరీక్షలు కొనసాగుతున్న తీరును వారు పరిశీలించారు. విద్యార్థులకు కల్పించిన సౌకర్యాలు పరిశీలించి, అధికారులు పలు సూచనలు చేశారు. పరీక్ష కేంద్రంలో త్రాగు నీరు, ఎఎన్ఎం ఏర్పాటుతో అత్యవసర మందులు ఏర్పాటును పరిశీలించారు. ఇబ్బందులు ఏమైనా ఉన్నాయా అని, మరుగు దొడ్లు, త్రాగు నీరు ఏర్పాటు ఉన్నాయా అని అడుగగా అన్ని వసతులు ఏర్పాటు చేశామని చీఫ్ సూపరింటెండెంట్ తెలిపారు. మాల్ ప్రాక్టీస్ జరగకుండా జాగ్రత్తగా పర్యవేక్షించాలని జిల్లా కలెక్టర్ సూచించారు.పరీక్ష కేంద్రంలోకి సెల్ ఫోన్ తో మరియు ఎలక్ట్రానిక్ పరికరాల తో ఎవరిని అనుమతించొద్దని భద్రతను సిబ్బందిని ఆదేశించారు. గురువారం నిర్వహించిన ఆంగ్ల పరీక్షకు జిల్లా వ్యాప్తంగా 10526 మంది విద్యార్థులకు గాను 10504 మంది విద్యార్థులు నేటి ఆంగ్ల పరీక్షకు హాజరు కాగా 22 మంది విద్యార్థులు గైర్హాజరు అయినట్లు డీఈవో తెలిపారు. జిల్లా వ్యాప్తంగా కలెక్టర్ డీఈవో ఫ్లయింగ్ స్క్వాడ్ బృందాలు 28 పరీక్షా కేంద్రాలను తనిఖీ చేయడం జరిగిందని ఆయన తెలిపారు.

## భారతీయ జనతా పార్టీ మేనిఫెస్టోకు మేధావులు సూచనలు ఇవ్వండి

### - బిజెపి మేనిఫెస్టో అభిప్రాయ సేకరణ కార్యక్రమాన్ని ప్రారంభించిన జిల్లా అధ్యక్షుడు రామచంద్ర రెడ్డి



**గద్వాల మేజర్‌న్యూస్:** జోగులాంబ గద్వాల జిల్లా మేధావులకు, విద్యావేత్తలకు రైతులకు విద్యార్థులకు కార్మికులకు, కర్షకులకు నమస్కారం భారతీయ జనతా పార్టీ జాతీయ నాయకత్వం రాబోయే పార్లమెంట్ ఎన్నికల కోసం ప్రజల నుండి మేనిఫెస్టో కోసం అభిప్రాయ సేకరణ జరుగుతుంది.. కావున గద్వాల నుండి మేధావుల వర్గం బిజెపి పార్టీ మేనిఫెస్టో సూచన సలహాలు మీరు ఇవ్వాలని అన్నారు. దానికి సంబంధించిన కరపత్రాలు ఇవ్వడం జరుగుతుంది.. మన దేశ అభివృద్ధి కోసం అభిప్రాయాలు, మన రాష్ట్ర, మన ప్రాంత అభివృద్ధి సూచన సలహాలు ఇవ్వాలని మీకు ఇచ్చిన కరపత్రం పై మీ అభిప్రాయాలు తెలిపి మీ పేరు ,మొబైల్ నంబర్ ,చిరునామా వ్రాసి ఇవ్వగలరని కోరుతున్నాం.. గద్వాలకు సంబంధించిన కరపత్రాలు కె . అనిల్ కుమార్ ఫోన్ నంబర్ 8639415779, అల్లంపూర్ సంబంధించిన కరపత్రాలు ఈశ్వర్ ఫోన్ నంబర్ 8179543501 , వీరికి 25 తేదీ లోపు ఫాం ని నింపి బాక్సులో వేయగలరని కోరుచున్నాము. ఈ కార్యక్రమంలో జిల్లా ప్రధాన కార్యదర్శి రవి కుమార్ ఎక్బోటే, ఓబీసీ జిల్లా అధ్యక్షుడు దాస్ , బిజెపి నాయకులు అనిల్ కుమార్,చేను గోని పల్లి శ్రీను బిజెపి ఫుల్ టైమర్లు నాగర్ కర్నూలు పార్లమెంటు విష్ణు, శ్రీకాంత్ తదితరులు ఉన్నారు.

## మల్లేపల్లి వాసి..చైనాలో గుండెపోటుతో మృతి ....

### - భౌతికకాయాన్ని ఇండియాకు పంపాలని కుటుంబ సభ్యుల వేడుకోలు

### - కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు స్పందించాలని అభ్యర్థిస్తున్న కుటుంబ సభ్యులు



**రాజాపూర్, మేజర్ న్యూస్ :** మహబూబ్ నగర్ జిల్లా రాజాపూర్ మండలం మల్లేపల్లి గ్రామానికి చెందిన సేవకుల జ్ఞానానంద్ హైదరాబాద్ లో నివాసం ఉంటూ గత నెల ఫిబ్రవరి 22వ తేదీన చైనాకు వెళ్లారు. అతను మార్చి 16న అందుబాటులో లేదని, మార్చి 17న మరుసటి రోజు ఉదయం భారతీయ స్నేహితుడి నుండి కాల్ వచ్చిన్నట్లు కుటుంబ సభ్యులు తెలిపారు. అతని స్నేహితుడి సహకారంతో అక్కడి లిక్సియన్ హాస్పిటల్లో వైద్యులు అతనికి సిపిఆర్ నిర్వహించారు. కానీ అతను అప్పటికే మృతి చెందినట్లు వైద్యులు ధ్రువీకరించారని తెలిపారు. అతని మృతదేహాన్ని లికౌంటీ క్రిమటోరియంలోని మార్చురీలో ఉంచామని కుటుంబ సభ్యులకు సమాచారం వచ్చింది. చైనాకు వెళ్లి గుండెపోటుతో మృతి చెందిన పాలమూరు జిల్లా వాసి భౌతిక కాయాన్ని భారతదేశానికి పంపాలని కుటుంబ సభ్యులు రాష్ట్ర ప్రజా ప్రతినిధుల దృష్టికి తీసుకువెళ్లారు. వారు స్పందించి చైనాలోని భారత రాయబార కార్యాలయానికి లేఖ రాయగా బీజింగ్ లో మృత దేహాన్ని దహనం చేసి బూడిదను పంపిస్తామని వారు సూచించారు. కానీ కుటుంబ సభ్యులు దానికి నిరాకరించారు. తమ దేశ సాంప్రదాయం ప్రకారం భౌతికకాయానికి అంత్యక్రియలు నిర్వహిస్తామని, భౌతిక కాయాన్ని తమ దేశానికి పంపాలని వారు కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాన్ని విజ్ఞప్తి చేస్తున్నారు. సేవకుల జ్ఞానానంద్ గతంలో వియత్నాం మరియు చైనాలో కొన్నాళ్లు పనిచేశారు. ఈనెల మార్చి 19న స్వదేశానికి వచ్చేందుకు టికెట్ బుక్ చేసుకున్న జ్ఞానానంద్ అంతలోనే గుండెపోటుతో మృతిచెందడం పట్ల ఆయన కుటుంబ సభ్యుల రోదనలు మిన్నంటాయి. భౌతిక కాయాన్ని త్వరగా ఇండియాకు తీసుకురావాలని తెలంగాణ రాష్ట్రానికి చెందిన పలువురు ప్రజా ప్రతినిధులు కృషి చేస్తున్నారని కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు కూడా స్పందించి జ్ఞానానంద్ భౌతిక కాయాన్ని ఇండియాకు పంపాలని కుటుంబ సభ్యులు వేడుకుంటున్నారు. అందరితో ప్రేమగా ఉంటూ.. గ్రామస్తులుతో మంచి పేరు ప్రఖ్యాతలు కల్గిన సేవకుల జ్ఞానానంద్ రాజాపూర్ జిల్లా పరిషత్తు ఉన్నత పాఠశాలలో 1983- 84 సంవత్సరంలో విద్యనభ్యసించారని ఆయన మృతి అత్యంత బాధాకరమని ఆయన భౌతికకాయాన్ని త్వరగా స్వదేశానికి తీసుకువచ్చే విధంగా కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు చొరవ చూపాలని మల్లేపల్లి గ్రామస్తులతో పాటు రాజాపూర్ మండల ప్రజలు, అతని మిత్రులు కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలను విజ్ఞప్తి చేస్తున్నారు.

## పార్లమెంట్ ఎన్నికల్లో గెలుపే లక్ష్యంగా పనిచేయాలి : బిఎస్పీ జిల్లా ఇంఛార్జి యోసెఫ్



**కల్వకుర్తి మేజర్ న్యూస్:** రానున్న పార్లమెంట్ ఎన్నికల్లో బిఎస్పీ గెలుపే లక్ష్యంగా పనిచేయాలని బీఎస్పీ జిల్లా ఇంఛార్జి యోసేఫ్ అన్నారు. గురువారం కల్వకుర్తిలో బీఎస్పీ ముఖ్య నాయకుల సమావేశం నిర్వహించారు. కార్యక్రమానికి యో సేఫ్ హాజరై మాట్లాడారు. ఎన్నికల్లో బీఎస్పీ ఒంటరిగానే పోటీ చేస్తుందని తెలిపారు. పార్టీలోకి వ్యక్తులు వస్తుంటారు పోతుంటారని దానిని పట్టించుకోవాల్సిన అవసరం లేదని ఆయన కొట్టిపారేశారు. దేశంలో రాష్ట్ర%శీ%లో ఏ కూటమితో బిఎస్పీపార్టీకి పొత్తులు లేవనీ యోసేఫ్ స్పష్టం చేశారు. నాయకులు, కార్యకర్తలు సమన్వయంతో పని చేసి పార్లమెంట్ ఎన్నికల్లో బిఎస్పీ అభ్యర్థి గెలుపు కు కృషి చేయాలని ఆయన పిలుపునిచ్చారు. అదేవిధంగా మాజీ ముఖ్యమంత్రి కేసిఆర్ కుట్రలకు బహుజ నులు బలి కావొద్దని కోరారు. కార్యక్రమంలో కల్వకుర్తి అసెంబ్లీ ఇంచార్జ్ ఎట్టి ఆంజనేయులు, అసెంబ్లీ కార్యదర్శి రమేష్ నాయక్, రాజు సామ్రాట్, హెచ్ సియు విద్యార్థి రమేష్, మండల ఇంచార్జ్ కావలి మహేష్, మండల అధ్యక్షులు రమేశ్, మహేష్, జంగయ్య, శ్రీను ,వెంకటేష్ తదితరులు పాల్గొన్నారు.

## పద్యారచనకు ప్రాధాన్యమివ్వండి



**మహబూబ్‌నగర్ విద్యావిభాగం మేజర్‌న్యూస్:** ఎంవీఎస్ గవర్నమెంట్ డిగ్రీ కళాశాలలో గురువారం ఆంగ్ల శాఖ ఆధ్వర్యంలో నిర్వహించిన ప్రపంచ పద్య దినోత్సవాన్ని కళాశాల విద్యార్థులతో కళాశాల ప్రిన్సిపల్ డాక్టర్ కె పద్మావతి ఉద్దేశించి మాట్లాడుతూ, ప్రతి విద్యార్థి తమ సృజనాత్మక శక్తితో తమ ఆలోచన విధానంతో పద్య రచనను చేయాలని సూచించారు. ఆంగ్ల శాఖ హెచ్ ఓ డి బైరెడ్డి సతీష్ రెడ్డి మాట్లాడుతూ, విద్యార్థులు గద్య రచననే కాకుండా పద్య రచనలు కూడా చదవాలని కవుల యొక్క ఆలోచన విధానాన్ని పద్య రూపాలలో ఉన్నటువంటి సాహిత్యాన్ని అర్థం చేసుకోవాలని అదేవిధంగా విద్యార్థిని విద్యార్థులు కూడా తమ సృజనాత్మక శక్తిని పద్య రూపంలో రాయవచ్చని తెలిపారు. ఈ సందర్భంగా ఆంగ్ల శాఖ విద్యార్థిని విద్యార్థులకు పద్యరచన పోటీని నిర్వహించి ఇందులో అత్యంత ప్రతిభ చూపిన వారికి బహుమతులను అందజేశారు. ఈ కార్యక్రమానికి ఆంగ్ల శాఖ అధ్యాపకులు డాక్టర్. జి .రంగ సూర్యనారాయణ, కే. ఖాదర్ వలీ, ఉమా రాపాక, రామన్ గౌడ్, సుకీర్తి, నిహారిక, శారద, నాజియా, నవ భావన, బాలకృష్ణ, తాయబ్బా పాల్గొన్నారు.

## ఈదమ్మ మాతను దర్శించుకున్న నాయకులు



**కల్వకుర్తి మేజర్ న్యూస్ :** కల్వకుర్తి పట్టణంలోని వడ్డెర బస్తీలో కొలువై ఉన్న ఈదమ్మ మాత ను గురువారం మాజీ సర్పంచులు ఆనంద్ కుమార్, సుదర్శన్ రెడ్డి, బాలు నాయక్ యువ నాయకులు సంతు యాదవ్, బిసి నాయకులు సైదుల్ యాదవ్‌లు అమ్మ వారిని దర్శించుకొని ప్రత్యేక పూజలు చేశారు, ఈ సందర్భంగా ఆనంద్‌కుమార్ మాట్లాడుతూ దేవాలయాల్లోనే మానసిక ప్రశాంతత దొరుకుతుందన్నారు. వెంకటేష్, సురేష్, రామ్ సాగర్, ఆలయ కమిటీ సభ్యులు శివ, మూర్తి, సాయి, కాలనీవాసులు తదితరులు ఉన్నారు.

## గురుకులలో ఉద్యోగం సాధించిన కుప్పగండ్ల యువతి



**వెల్దండ** మండల పరిధిలోని కుప్పగడ్ల గ్రామానికి చెందిన గోరటి అంబికా ఇటీవల వెలువడిన గురుకుల టీచర్ ఫలితాలలో ఉత్తమ ప్రతిభ కనబరిచి గురుకుల టీచర్ గా ఉద్యోగం సాధించారు. ప్రభుత్వ ఉద్యోగ సాధించిన అంబికను ఆమె తండ్రి పరేశా- అలివేల దంపతులను గ్రామానికి చెందిన కాంగ్రెస్ పార్టీ నాయకులు నారకట్ల రమేష్ , గోరటి రవి లు శాలువ కప్పి ఘనంగా సత్కరించారు. జీవితంలో మరింత ఉన్నత స్థాయికి చేరాలని ఆయన ఈ సందర్భంగా ఆకాంక్షించారు.

# డీకే అరుణపై జితేందర్ రెడ్డి ఆరోపణలు మానుకోవాలి

### - డీకే అరుణపై ఆరోపణలు చేస్తే తనకు జనాదరణ తగ్గుతుంది - బిజెపి జిల్లా అధ్యక్షుడు పి శ్రీనివాస్ రెడ్డి



**మహబూబ్‌నగర్ మేజర్‌న్యూస్:** గురువారం జిల్లా బిజెపి అధ్యక్షుడు పి శ్రీనివాస్ రెడ్డి పాత్రికేయుల సమావేశం ఏర్పాటు చేశారు. శ్రీనివాస్ రెడ్డి మాట్లాడుతూ, దమ్మున్న నాయకుడు మా రెడ్డి బిడ్డ సీఎం రేవంత్ రెడ్డి అన్న జితేందర్ రెడ్డి మాటలను ఎందుకు ఖండించలేదని జితేందర్ రెడ్డిని సూటిగా ప్రశ్నించారు. కల్వకుర్తి ఎమ్మెల్యే స్థానానికి డబ్బులు తీసుకుని టికెట్ అమ్ముకున్నారని ఆరోపణలు తనపై వస్తే ఎందుకు స్పందించట్లేదని అన్నారు. భారతీయ జనతా పార్టీ ప్రధానమంత్రి నరేంద్ర మోడీ చేస్తున్న అభివృద్ధికి ఆకర్షితులై పార్టీలో జాయిన్ అయ్యే వారిని జైనింగ్ కమిటీ పరిశీలించి పార్టీలోకి చేర్చుకుంటుందన్నారు. కాంగ్రెస్ పార్టీ మాదిరిగా నాయకుల ఇండ్ల వద్దకు వెళ్లి పార్టీలోకి రావాలని ఆహ్వానించే విధానం ఇప్పటివరకు బిజెపిలో లేదన్నారు. కాంగ్రెస్ పార్టీ మాదిరిగా ప్రతిపక్ష పార్టీల నాయకుల ఇంటి వద్దకు వెళ్లి తమ పార్టీలోకి రావాలని ఆహ్వానించే విధానం భారతీయ జనతా పార్టీలో లేదన్నారు. భారతీయ జనతా పార్టీ జాతీయ కార్యవర్గ సభ్యులు ఏపీ జితేందర్ రెడ్డి ఇంటికి రాష్ట్ర ముఖ్యమంత్రి పోయింది చూసాం అన్నారు. పాలమూరు జిల్లాలోని ఎమ్మెల్యేలంతా కలిసి ఆయన ఇంటికి మూకుమ్మడిగా వెళ్లి మా పార్టీలో చేరాలని కోరింది మీరు కాదా అన్నారు. భారతీయ జనతా పార్టీ జాతీయ ఉపాధ్యక్షురాలు పాలమూరు పార్లమెంట్ అభ్యర్థి డీకే అరుణ పై ఆరోపణలు చేసినంత మాత్రాన నీకు మైలేజీ పెరుగుతుంది అనుకుంటే పప్పులో కాలేసినట్టే అన్నారు. 2019 పార్లమెంట్ ఎన్నికల్లో పోటీ చేసి ఓటమి తర్వాత ఐదు సంవత్సరాల పాటు పాలమూరు ఓటర్లకు కనిపించకుండా పోయి మళ్లీ పార్లమెంట్ ఎన్నికల సమయంలో వచ్చి పాలమూరు ప్రజల ఆగ్రానికి గురి అవుతున్నానని పసిగట్టిన నువ్వు భారతీయ జనతా పార్టీని భారతీయ జనతా పార్టీ పార్లమెంట్ అభ్యర్థి పై చిల్లర ఆరోపణలు చేయడం మానుకోవాలని హెచ్చరిస్తున్నాను. తెలంగాణ సమాజం పాలమూరు ప్రజలంతా కూడా నరేంద్ర మోడీకి మద్దతుగా నిలిచి మరొక్కసారి ప్రధాని నరేంద్ర మోడీని చూడాలని ఆయన ప్రతినిధిగాడీకే అరుణను గెలిపించుకునేందుకు ఇప్పటికే నిర్ణయించుకున్నారన్నారు. పత్రిక సమావేశంలోపత్రిక జిల్లా అధ్యక్షుడు పి శ్రీనివాస్ రెడ్డి .జిల్లా ఉపాధ్యక్షులు కృష్ణవర్ధన్ రెడ్డి .క్రిస్టియన్ నాయక్ .జిల్లా కార్యదర్శి బుచ్చిరెడ్డి .అసెంబ్లీ కన్వీనర్ అచ్చిగట్ల అంజయ్య .కౌన్సిలర్ రామాంజనేయులు .చిన్న వీరయ్య. యువ మోర్చా జిల్లా అధ్యక్షుడు కిరణ్ కుమార్ రెడ్డి. బీసీ మోర్చా జిల్లా అధ్యక్షుడు ప్రవీణ్ యాదవ్. ఎస్టీ మోర్చా జిల్లా అధ్యక్షుడు గోవిందు నాయక్. పట్టణ అధ్యక్షుడు నారాయణ యాదవ్ .జిల్లా కార్యాలయం ఇన్చార్జి జాజం సుబ్రహ్మణ్యం .పార్లమెంట్ ఇస్తారు బుడ్డన్న జిల్లా మీడియా సెల్ కన్వీనర్ కే సతీష్ కుమార్.తదితరులు పాల్గొన్నారు.

## అచ్చంపేట సివిల్ ఆస్పత్రిలో పనిచేస్తున్న కార్మికులకు పెండింగ్ జీతాలు చెల్లించాలి

### - మారేడు శివశంకర్ ఏఐటీయూసీ జిల్లా ప్రధాన కార్యదర్శి



**అచ్చంపేట అర్బన్ మేజర్ న్యూస్:** అచ్చంపేట ఏరియా ఆస్పత్రిలో కార్మికులకు గత మూడు నెలలుగా జీతాలు సమయానికి ఇవ్వడం లేదని వెంటనే జీతాలు సమయానికి చెల్లించాలని ఇబ్బందులకు గురవుతున్న శానిటేషన్ పేషెంట్ కేర్ సెక్యూరిటీ కార్మికులకు జీవో నెంబర్ 60 ప్రకారం వేతనాలు తక్షణమే అమలు చేయాలని, కార్మికుల జీతాల చెల్లింపులో అలసత్వం వహిస్తున్న ఏజెన్సీ పై చర్యలు తీసుకొని జీతాలు చెల్లించాలని ఏఐటీయూసీ జిల్లా ప్రధాన కార్యదర్శి మారేడు శివ శంకర్ డిమాండ్ చేశారు కార్మికుల జీతాల విషయంలో నిర్లక్ష్యం వహిస్తే వైద్య విధాన పరిషత్ వినాయక ఏజెన్సీపై చర్యలు తీసుకోవాలని ఆస్పత్రి కార్మికుల జీతాలు వారం రోజుల్లో ఇవ్వకుంటే జిల్లా కలెక్టర్ లేదా డీఎంహెచ్వో కి ఫిర్యాదు చేస్తామన్నారు జీతాలు సమయానికి చెల్లించకుంటే కుటుంబాల పోషణ ఎలా అని ప్రశ్నించారు వెంటనే జీతాలు చెల్లించకపోతే పది రోజుల తర్వాత 35 మంది కార్మికులు సమ్మెకు దిగుతారని హెచ్చరించారు కార్యక్రమంలో అచ్చంపేట ఏరియా ఆసుపత్రి కార్మికులు శ్రీను, ఎం వెంకటయ్య ,రామకృష్ణ రాజు, లక్ష్మణ్ , పద్మ, ఆశమ్మ, చెన్నమ్మ, శ్రీదేవి, బాలింగమ్మ, జయమ్మ, బాలమణి తదితరులు పాల్గొన్నారు.

## భారతీయ ప్రతిభ రత్న అవార్డు గ్రహీత గగనం శ్రీరాములకు బి జె హెచ్ పి ఎస్ సన్మానం






**గోపాలపేట మేజర్ న్యూస్ :** నర్సింగయ్యపల్లి గ్రామంలో భారతీయ ప్రతిభ రత్న అవార్డు గ్రహీత శ్రీరాములకు బి జె హెచ్ పి ఎస్ ఆధ్వర్యంలో శాలువా కప్పి సన్మానం చేశారు గ్రామానికి చెందిన గగరం శ్రీరాములు సామాజిక సేవలో చురుకు గా పాల్గొనడంతో సేవను గుర్తించిన వంశి అకాడమీ మోడీ ఫౌండేషన్ ఈనెల 17న ఉమెన్స్ డే సందర్భంగా హైదరాబాద్ రవీంద్రభారతిలో భారతీయ ప్రతిభ రత్న ఉత్తమ అవార్డును గగనం శ్రీ రాముల కు అందజేశారు గ్రామంలో చనిపోయిన పేద కుటుంబాలకు ఆర్థిక సాయం తనవంతుగా అందజేయడం తోటి వారితో డొనేషన్ చేసిఇవ్వడం ఎవరైనా అనారోగ్యంతో ఉన్నవారికి సహాయం చేయడం వంటి సేవా కార్యక్రమంలో చురుకుగా పాల్గొనే వాడని ఈ సందర్భంగా తెలిపారు సన్మాన కార్యక్రమంలో కమిటీ అధ్యక్షులు మిరియాల వెంకట రాములు గగనం బాలస్వామి గగనం నారాయణ బొప్పల యాదగిరి మిర్యాల యాదగిరి గగనం మన్యం గగనం తిరుపతి ఎం నరసింహ జి కాసిం ఎం అంజి రాజు సాయి పి స్వామి గగనం రమేష్ సిరిగిరి పవన తదితరులున్నారు.

## క్యాంపుకు బయలుదేరిన బి.ఆర్.యస్ ప్రజాప్రతినిధులు



**వనపర్తి టౌన్, మేజర్ న్యూస్ :** మాజీ మంత్రి నిరంజన్ రెడ్డి ఆధ్వర్యములో స్థానిక సంస్థల ఎం.ఎల్.సి అభ్యర్థి నవీన్ రెడ్డికి మద్దతుగా క్యాంపుకు వనపర్తి నియోజకవర్గం జడ్పీటీసీ, ఎంపీటీసీ, కౌన్సిలర్లు బయలుదేరి వెళ్లారు. చిట్యాల, ఏదుల, పాతపల్లి ఎంపీటీసీలు అనారోగ్యం కారణంగా హాజరు కాలేదు. రంగాపూర్, ఘనపూర్, బుద్దారం ఎంపీటీసీలు , కౌన్సిలర్స్ మంజుల, పాకనాటి కృష్ణ వ్యక్తిగత పనుల వల్ల రెండు రోజులలో క్యాంపుకు హాజరవుతారు. క్యాంపుకు బయలుదేరిన ప్రజాప్రతినిధులతో కలసి నిరంజన్ రెడ్డి బీచుపల్లి ఆంజనేయ స్వామిని దర్శించుకుని ప్రత్యేక పూజలు నిర్వహించారు. ప్రజాప్రతినిధులు మాట్లాడుతూ..... నిరంజన్ రెడ్డి నాయత్వంలో నవీన్ రెడ్డి ని గెలిపిస్తామని అన్నారు.



## పులిగేపల్లిలో ఈతకు వెళ్లి బాలుడు మృతి

### - కన్నీరు మున్నీరైన కుటుంబ సభ్యులను పరామర్శించిన జిల్లా పరిషత్ చైర్ పర్సన్ సరిత





**గద్వాల మేజర్ న్యూస్ :** స్నేహితులతో ఈత కోసం వెళ్లి చనిపోయిన 12ఏళ్ల బాలుడి కుటుంబ సభ్యులను పరామర్శించిన సరిత తిరుపతయ్య .వివరాలలోకి వెళ్ళితే మల్దకల్ మండలం ఉలిగేపల్లి గ్రామంలో పోగుల ఆశన్న మనుమడు బోయ వీరేంద్ర (13) తండ్రి బోయ ఉస్సేన కొడుకు నిన్న మధ్యాహ్నం స్నేహితులతో కలిసి ఈతకు వెళ్ళినాడు సాయంత్రము అయిన ఇంటికి రాకపోడంతో అనుమానంతో బావి దగ్గర చూస్తే అప్పటికే చనిపోయాడు. మృతదేహాన్ని ఆసుపత్రి కి తరలించగా, గద్వాల ప్రభుత్వ ఆసుపత్రి మార్చురీ వెళ్లి కుటుంబ సభ్యులను పరామర్శించారు. సరితమ్మ తో పాటు మధుసూదన్ బాబు, బిజ్వారం శ్రీనివాస్ రెడ్డి, బిజ్వారం మాజీ సర్పంచ్ కొంకలి గోకరన్న, ఉలిగపల్లి జంగిలియన్న, పపిలన్న, నాగేందర్ యాదవ్, కరాటే సత్యం, మోహన్ యాదవ్, కొత్త గణేష్, నర్సింలు, వేణు, షశ, షమీ బంగి నవీన్, సంఘాల మదిలేటి, కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలు పాల్గొన్నారు.

## ఎలక్షన్ కోడ్ అమల్లో ఉంది ప్రజలు జాగ్రత్తగా మెలగాలి



**రేవల్లి మేజర్ న్యూస్ :** మండల పరిధిలో ఎలక్షన్ కోడ్ అమల్లో ఉన్నందున గురువారము రోజు ఎస్ఐ తిరుపతి రెడ్డి వాహనాల తనిఖీ నిర్వహించారు. ఎస్ఐ తిరుపతి రెడ్డి మండల ప్రజలకు పలు సూచనలు చేశారు.మండలంలోని ప్రతి ఒక్కరికి విజ్ఞప్తి ఏమిటంటే ఎవరైనా సరే తమ వద్ద ఎలాంటి ఆధారాలు లేకుండా డబ్బులు 50 వేలకు మించి తిసుకెళ్లడం చేయవద్దు. ఒకవేళ అవసరం ఉండి తగు ఆధారం లేకుండా తీసుకువెళ్లే నట్లయితే డబ్బులు సీజ్ చేయబడుతుంది. ఒకవేళ అత్యవసరం ఉన్నచో అట్టి డబ్బుల రసీదులు కచ్చితంగా మీ వెంట ఉండాలి అని చెప్పారు. ఎలక్షన్ కోడ్ నిబంధనలకు వ్యతిరేకంగా ఎవరు కూడా వ్యవహరించరాదు .అందరూ కూడా అధికారులకు సహకరించాలి అని తెలిపారు.

## కన్నతల్లి కర్కషత్వం

### - అక్రమ సంబంధానికి అడ్డుపడుతున్నాడని కన్న కొడుకును చంపిన కసాయి తల్లి

### - హత్య చేసి ప్రమాదంగా చిత్రకరించే ప్రయత్నం చేసిన నిందితురాలు





**బిజినపల్లి మేజర్‌న్యూస్:** తమశారీరక సుఖం అక్రమ సంబంధానికి అడ్డుపడుతున్నాడని నెపంతో అభం శుభం తెలియని కన్న కొడుకును కసాయి తల్లిఅతి కిరాతకంగా హత్య చేసిన చేసిన సంఘటన మండల పరిధిలోని అల్లిపూర్ గ్రామంలో గురువారం చోటుచేసుకుంది ఎందుకు సంబంధించి వివరాలు గ్రామానికి చెందిన రవి లక్ష్మీ దంపతులు వీరికి 11 సంవత్సరాల హరీష్ అనే కొడుకు ఉన్నాడు కాగా లక్ష్మి అదే గ్రామానికి చెందిన మరో వ్యక్తితో వివాహేతర సంబంధం కొనసాగిస్తుందని తరచూ రాత్రి సమయంలో ఇంటికి వచ్చి వెళుతున్న ఆ వ్యక్తిని తన కుమారుడు చూడడంతో తన వివిధ వివాహేతర సంబంధానికి అడ్డుగా ఉన్నాడని నెపంతో ఎలాగైనా అడ్డు తొలగించు కోవాలనుకుంది పథకం ప్రకారం గురువారం ఇంట్లో భర్త లేని సమయంలో కుమారుడిని రోకలిబండతో కొట్టి బట్టలో చుట్టి నీటితోటిలో పడేసి నీటిలో మునిగి చనిపోయాడు అంటూ కట్టుకథలు అల్లే ప్రయత్నం చేసిందని తెలిపారు కానీ తలకు బలమైన గాయాలు ఉండడంతో అనుమానం వ్యక్తం చేస్తూ పోలీసులు నిందితురాలని అదుపులోకి తీసుకొని విచారణ చేస్తున్నారు.

# హరిత హారానికి మొక్కలు సిద్ధం చేయాలి

### - ఎండాకాలంలో మొక్కలు ఎండిపోకుండా జాగ్రత్తలు తీసుకోవాలి

### - పండ్ల మొక్కల పెంపకంపై దృష్టి పెట్టాలి - జిల్లా కలెక్టర్ తేజస్ నందలాల్ పవార్



**వనపర్తి ప్రతినిధి, మేజర్ న్యూస్ :** వచ్చే హరిత హారానికి మొక్కలు వనపర్తి జిల్లా నుండే వాడుకునె విధంగా నర్సరీల్లో మొక్కలు సిద్ధం చేయాలని జిల్లా కలెక్టర్ తేజస్ నందలాల్ పవార్ ఆదేశించారు. గురువారం ఉదయం పెద్దమందడి మండలం జంగమయాపల్లి గ్రామ పరిధిలోని అటవీ శాఖ నర్సరీని సందర్శించి పరిశీలించారు. వేసవిలో మొక్కలు ఎండిపోకుండా సరైన విధంగా నీరు పోసి ఎప్పటికప్పుడు బ్యాగులు మారుస్తూ మొక్కలను సమీక్షించాలని సూచించారు. వచ్చే హరిత హారం కార్యక్రమానికి జిల్లాకు అవసరమైన మొక్కలు జిల్లాలోని నర్సరీల నుండే వాడుకునే విధంగా చూడాలని సూచించారు. మొక్కల పెంపకం గురించి ఆరా తీశారు. చనిపోయిన వారి స్థానంలో మరోమారు విత్తనాలు వేసి మొక్కలు వచ్చే విధంగా చూడాలని సూచించారు. ఎండాకాలంలో మొక్కలు ఎండిపోకుండా జాగ్రత్తలు తీసుకోవాలని సిబ్బందికి సూచించారు. పండ్ల మొక్కల పెంపకంపై దృష్టి పెట్టాలని సూచించారు. ఈ సందర్భంగా కలెక్టర్ నర్సరీలో పని చేస్తున్న ఉపాధిహామీ కూలీలతో ముచ్చటించారు. వారి పిల్లలు పాఠశాలకు వెళ్తున్నారా లేదా అని ఆరా తీశారు. తమకు దినసరి కూలి పెంచాలని కూలీలు కలెక్టర్ ను కోరారు. స్పందించిన జిల్లా కలెక్టర్ ఉపాధి హామీ కూలీలకు దినసరి వేతనం పెరిగే విధంగా కోరుతూ ప్రభుత్వానికి ప్రతిపాదనలు పంపామని, ప్రభుత్వం ఆమోదిస్తే తప్పకుండా పెరుగుతుందని తెలిపారు.

## లోక్‌సభ అభ్యర్థుల విషయంలో ప్రధాన పార్టీలు పునరాలోచించాలి

### - పార్లమెంట్ ఎన్నికల్లో బీసీల ఐక్యత ఏంటో రుచి చూపిస్తాం

### - బీసీ సమాజ్ ఉమ్మడి జిల్లా అధ్యక్షుడు ఎం .శ్రీనివాస్ సాగర్




**మహబూబ్‌నగర్ మేజర్‌న్యూస్:** పార్లమెంటు ఎన్నికల్లో మహబూబ్ నగర్ అభ్యర్థులుగా అన్ని ప్రధాన రాజకీయ పార్టీలు రెడ్డి వర్గానికి కేటాయించడం పట్ల బీసీ సమాజ్ అన్ని కుల సంఘాలను, ప్రజాసంఘాలతో కలిపి ఐక్యతతో ముందుకెళ్లి ఈ ఎన్నికల్లో తమ సత్తా ఏంటో రుచి చూపిస్తామని బీసీ సమాజ్ ఉమ్మడి జిల్లా అధ్యక్షుడు ఎం.శ్రీనివాస్ సాగర్ అన్నారు. బీసీ సమాజ్ ఉమ్మడి జిల్లా కార్యాలయంలో గురువారం విలేకరుల సమావేశంలో మాట్లాడుతూ, మహబూబూబ్ నగర్ పార్లమెంట్ పరిధిలో అత్యధికంగా ఉన్న బీసీ జనాభాను విస్మరించి అన్ని పార్టీలు రెడ్డి అగ్రవర్ణాలకు కేటాయించారని బీసీ సమాజ్ తప్పుపడుతూ ఎందుకు బీసీల పట్ల చిన్నచూపు చూస్తున్నారని బీసీల అభివృద్ధి, రాజ్యాధికారం కావాలంటే మన ఓట్లు మనమే వేసుకొని మన బీసీలను చట్టసభలకు పంపితే అన్ని రంగాల్లో ముందుకు వెళ్లేందుకు అవకాశం ఉంటుందన్నారు. అన్యాయం కి గురైన వారు న్యాయం కావాలంటే ఏకతాటి పైకి వచ్చి మన బీసీల గురించి వేరే వాళ్ళు ఆలోచించే పరిస్థితి లేదు కనుక మన ఓట్లు మనమే వేసుకొని అభివృద్ధి లో భాగస్వామ్యం అయ్యేందుకు అవకాశం ఉంటుందన్నారు. అభ్యర్థులను ప్రకటించక ముందు అన్ని ప్రధాన రాజకీయ పార్టీలకు బీసీ సమాజ్ బీసీలకే సీట్లు కేటాయించాలని పలుమార్లు విన్నవించుకోవడం జరిగిందన్నారు. బీసీ సమాజ్ ప్రధాన ఉద్దేశం ఏ పార్టీ నుంచి అయినా బీసీ అభ్యర్థులు ఉంటే వారికి మద్దతు పలకడమే కనుక అన్ని ప్రధాన పార్టీలు 62 శాతం బీసీ జనాభా ఉన్న మహబూబ్ నగర్ పార్లమెంట్ స్థానాన్ని బీసీలకే కేటాయించడం పై పునరాలోచించుకోవాలని బీసీ సమాజ్ డిమాండ్ చేస్తుందన్నారు. గత అసెంబ్లీ ఎలక్షన్ల ముందు అత్యధిక స్థానాలు బీసీలకు కేటాయించిన బిజెపి అధికారంలోకి వస్తే బీసీ ముఖ్యమంత్రి చేస్తామని ప్రకటించింది కనుక మహబూబూబ్ నగర్ పార్లమెంట్ నుంచి బలమైన బీసీ అభ్యర్థిగా ముందుకు వచ్చిన శాంతి కుమార్ కు ఇప్పటికైనా బిజెపి అధిష్టానం చోరువ తీసుకొని 62 శాతం బీసీ జనాభా ఉంది కనుక మహబూబూబ్ నగర్ పార్లమెంట్ స్థానాన్ని బీసీలకు కేటాయిస్తే సంపూర్ణ మద్దతు ప్రకటిస్తామని శ్రీనివాస్ సాగర్ అన్నారు. బిజెపి అభ్యర్థిగా డీకే అరుణ బీసీలకు వ్యతిరేకంగా ముద్ర పడిన విషయం తెలిసిందే కనుక గత అసెంబ్లీ ఎన్నికల ముందు బీసీల కొరకు తన సీట్ ను త్యాగం చేయడాన్ని గుర్తుచేస్తూ గత పార్లమెంట్ ఎన్నికల్లో తమరి సీటు కొరకు త్యాగం చేసిన శాంతి కుమార్ ఎందుకు గుర్తు రాలేదన్నారు. రెడ్డి లాబీయింగ్ తో మహబూబ్నగర్ పార్లమెంటు స్థానాన్ని రెడ్డిలకి కేటాయించడాన్ని బీసీ సమాజ్ తీవ్రంగా వ్యతిరేకించింది. అన్ని వర్గాల నుంచి వ్యతిరేకతను కూడా గట్టుకున్న డీకే అరుణ ఓటమికి దగ్గర్లో ఉంది కాబట్టి రెడ్డి సామాజిక వర్గ ఓట్లు అన్ని కాంగ్రెస్ వైపు కనిపిస్తున్నాయని, బలమైన బీసీ అభ్యర్థిగా ఉన్న శాంతి కుమార్ కు అన్ని వర్గాల మద్దతుతో పాటు బీసీ వర్గం నుంచి అయినా ఓట్లు వచ్చే అవకాశం ఉంది కనుక బిజెపి అధిష్టానం పునరాలోచించి ఈ పార్లమెంట్ స్థానాన్ని బీసీలకు కేటాయిస్తే గెలుపు సునాయాసంగా ఉంటుందని బిసి సామాజ్ భావిస్తుందన్నారు. ఈ కార్యక్రమంలో జాండ్ర సంఘం జిల్లా అధ్యక్షుడు చికినే మహేందర్, పద్మశాలి సంఘం రాష్ట్ర ఉపాధ్యక్షుడు సారంగి లక్ష్మీకాంత్, బీసీ సమాజ్ ఉమ్మడి జిల్లా కో కన్వీనర్ సవారి సత్యం, బీసీ సమాజ్ దేవరకద్ర కన్వీనర్ బి.శేఖర్, బీసీ సమాజ్ సభ్యులు ఆంజనేయులు సాగర్, తిరుపతయ్య తదితరులు పాల్గొన్నారు.

## కాంగ్రెస్ లో చేరిన సీతారాంపేట సర్పంచ్ ఎండీ. గౌస్



**చిన్న చింతకుంట, మేజర్ న్యూస్ :** మండలంలోని సీతారాంపేట గ్రామ సర్పంచ్ ఎండి గౌస్ గురువారం స్థానిక ఎమ్మెల్యే జి మధుసూదన్ రెడ్డి సమక్షంలో కాంగ్రెస్ పార్టీలో చేరారు వీరితోపాటు బీఆర్ఎస్ కు చెందిన నాయకులు చిన్న హుస్సేన్ సయ్యద్ అక్బర్ సయ్యద్ ఖాసిం దౌలత్ తోపాటు తదితరులు కాంగ్రెస్ తీర్థం పుచ్చుకున్నారు ఎదలాపూర్ గ్రామానికి చెందిన బిఆర్ఎస్ నాయకులు కూడా ఎమ్మెల్యే కాంగ్రెస్ కండువాలను కప్పి పార్టీలోకి ఆహ్వానించారు కాంగ్రెస్ ప్రభుత్వం ప్రజా సంక్షేమంకై ప్రవేశపెడుతున్న పథకాలను చూసి ఇతర పార్టీలకు చెందిన నేతలు ఆకర్షితులై పార్టీలో చేరుతున్నారన్నారు ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

## బెల్ట్ షాపులపై దాడి మద్యం స్వాధీనం




**గోపాలపేట మేజర్ న్యూస్ :** గోపాలపేట మండలం ఏదుట్ల గ్రామంలో బెల్ట్ షాపు నడిపిస్తున్న మూడు షాపులపై దాడి చేసి మద్యం స్వాధీనం చేసుకున్నట్లు ఎస్సై హరిప్రసాద్ తెలిపారు బాలరాజ్ కిరాణా షాపులో 14 లీటర్ల మద్యం 6489 విలువ గలది కుమ్మరి లింగయ్య కిరాణం షాప్ లో 15 లీటర్లు మద్యం 13,425 రూపాయలు ఇవ్వగలది అదేవిధంగా కటిక నాగోజి కిరాణా షాప్ 11 లీటర్ల మద్యం 8602 రూపాయలు విలువగల మద్యాన్ని సీజ్ చేసినట్లు ఎస్సై తెలిపారు

## బీడీ కార్మికుల హక్కులకై పోరాడుదాం

### - టిఎఫ్‌టియు జిల్లా అధ్యక్షులు పి యాదగిరి డిమాండ్



**చిన్నచింతకుంట, మేజర్‌న్యూస్ :** బీడీ కార్మికుల హక్కులకై యజమాన్యాలతో పోరాడేందుకు కార్మికులు సిద్ధం కావాలని టిఎఫ్‌టియుకు అనుబంధ సంఘమైన తెలంగాణ బీడీ కార్మిక సంఘం జిల్లా అధ్యక్షులు పి యాదగిరి పిలుపునిచ్చారు.గురువారం మండలకేంద్రములోని వజీర్ బీడీ ఫ్యాక్టరీ కార్మికులతో మాట్లాడుతూ గతంలో చేసుకున్న ఒప్పదం ఈనెల 31తో ముగుస్తుంది. బీడీ కూలీ పెంపు తోపాటు %ఖాఖీ% లో యజమాని వాట వియ్యాలన్నారు.%ఖాఖీ%లో ఉన్న సమస్యలను వెంటనే పరిష్కారం చేయాలని, చట్టప్రకారం గ్రాటివిటి ఇవ్వాలి కార్మకుల హక్కులను కాలరాస్తూ న్న యజమానులకు దిమ్మ తిరిగేలా బుద్ధి చెప్పాల్సిన సమయం వచ్చిందన్నారు.. ఈనెల 24 న చిన్నచింతకుంట లోజరగుతున్న బీడీ కార్మిక సభ కూ బీడీ కార్మికులు అధిక సంఖ్యలో పాల్గొని సభను విజయవంతం చేయాలని ఆయన కోరారు.ఈ కార్యక్రమం లో కుమ్మరి వెంకతన్న, ఈరన్న , బీడీ కార్మికులు పాల్గొన్నారు.

## తాళం వేసిన ఇంటిలో దొంగతనం



**రేవల్లి మేజర్ న్యూస్ :** మండల పరిధిలోని ముంపు గ్రామం బండరాయి పాకుల కు చెందిన ముంపు బాధితుడు గంగనముని వెంకటేష్ కొత్త గ్రామంలో పునారవాసంలో ఇల్లు నిర్మాణం చేస్తున్నాడు, అందుకు అనుగుణంగా సమీప శానాయిపల్లి గ్రామంలో రాఘవేందర్ అనే వ్యక్తి ఇంట్లో గత కొంత కాలంగా రూమ్ అద్దె కు తీసుకుని ఉండడం జరిగింది. బాధితుడు తన బంధువుల శు భకార్యం కొరకై మంగళవారం గోపాల్ పెట్ మండలం లోని బుద్ధారం గ్రామానికి వెళ్లడం జరిగిందని, శుభకార్యం ముగించుకుని తిరిగి బుదవారం రాత్రి 7:00 గంటలకు ఇంటికి వచ్చేసరికి ఇంటి తలుపులు తెరిచి ఉండడంతో బాధితుడు షాక్ కు గురైయాడు. ఇంటిలోకి వెళ్లి చూడగా బీరువా తాళం పగల గొట్టి ఉన్నదని అందులో ఇంటి నిర్మాణ పనుల నిమిత్తం దాచుకున్న 20,000/- రూపాయలను గుర్తుతెలియని దొంగలు అపహరించుక పోయినట్లు గుర్తించి, పోలీసులకు ఫిర్యాదు చేయడంతో ఎస్ఐ తిరుపతి రెడ్డి ఘటన స్థలానికి చేరుకొని పరిశీలించి కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తామని తెలిపారు.

### ఉమెన్ సేఫ్టీ విభాగం అందుబాటులోకి తీసుకువచ్చిన

# టీ – సేఫ్ సర్వీస్‌లను వినియోగించుకోవాలి

- జిల్లా ఎస్పీ రితిరాజ్, ఐపీఎస్
- రాష్ట్రంలో మహిళలకు మెరుగైన భద్రత కోసం వారి ప్రయాణ పర్యవేక్షణ సేవల కొరకు టి సేఫ్
- మహిళలు ఒంటరిగా ప్రయాణం చేసే సమయంలో టీ - సేఫ్ సేవలను వినియోగించుకోండి



**గద్వాల మేజర్ న్యూస్ :** తీసుకొచ్చిన తెలంగాణ పోలీస్ ఉమెన్ సేఫ్టీ వింగ్. ఎలాంటి మొబైల్స్ ద్వారా అయిన మహిళలు ప్రయాణించే సమయంలో టీ సేఫ్ సర్వీస్ ద్వారా ప్రయాణ సమయం లో పోలీస్ భద్రతా పొందవచ్చు. మహిళలకు మెరుగైన భద్రతను కల్పించడం లో భాగంగా వారు ప్రయాణించే సమయంలో ప్రయాణ పర్యవేక్షణ సేవలు పొందేందుకు దేశం లో తొలి సారిగా తెలంగాణ పోలీస్ ఉమెన్ సేఫ్టీ విభాగం అందుబాటులోకి తీసుకువచ్చిన టీ – సేఫ్ సర్వీస్ ల ను వినియోగించుకోవాలని జిల్లా ఎస్పీ రితిరాజ్, ఐపీఎస్ జిల్లా మహిళలకు సూచించారు. రాష్ట్రం లో మహిళల భద్రత కోరకు తొలి ప్రాధాన్యతను ఇస్తూ పోలీస్ శాఖ తీసుకుంటున్న అనేక చర్యలతో పాటు వారికి మరింత మెరుగైన భద్రతను కల్పించేందుకు వారు ప్రయాణించే సమయంలో ప్రయాణ పర్యవేక్షణ సేవలను వారికి అందించేందుకు టీ – సేఫ్ సర్వీస్ సేవలను పోలీస్ ఉమెన్ సేఫ్టీ వింగ్ అందుబాటులోకి తేవడం జరిగింది. మహిళలు ప్రయాణించే దూరాన్ని ఈ టీ సేఫ్ మానిటర్ చేస్తుంది, అన్ని రకాల మొబైల్ ఫోన్ లకు అనుకూలంగా టీ సేఫ్ సర్వీస్ సేవలు ఉంటాయి. కావున మహిళలు ప్రయాణించే సమయంలో టీ సేఫ్ ద్వారా పోలీస్ భద్రతను పొందగలరు. సాధారణ మొబైల్స్/డయల్ –100 ద్వారా టీ సేఫ్ సేవలు పొందే విధానం మహిళలు తాము ప్రయాణించే సమయంలో అభద్రతకు గురయ్యే అవకాశం ఉందని భావించినప్పుడు తమ ప్రయాణం పై పోలీస్ పర్యవేక్షణ ఉండాలనుకున్నప్పుడు డయల్ –100 కు కాల్ చేస్తే అత్యవసర సహాయం కోసం నం 1 నొక్కమంటుంది లేదా ప్రయాణ పర్యవేక్షణకు అయితే నం 8 ను నొక్కమంటుంది. ప్రయాణ పర్యవేక్షణ కోరకు 8 నొక్కితే వెంటనే నాలుగు డిజిట్స్ నం పాస్వర్డ్ ఎంట్రీ చేయమని ఆడుగుతుంది. నాలుగు డిజిట్స్ నంబర్ నొక్కగానే వారి ఫోన్ టీ సేఫ్ కు కనెక్ట్ అయి వారి ప్రయాణం పర్యవేక్షించడం జరుగుతుంది. తరవాత ప్రతి 15 నిమిషాలకు ఒక సారి సంబంధిత ఫోన్ కు అలర్ట్ కాల్స్ వస్తాయి.వారు రెస్పాన్స్ అయి రీప్లే ఇస్తే సరే ఒక వేళ వారు రెస్పాన్స్ కాక పోయినా లేదా సురక్షితంగా ఉన్నారా అనీ వచ్చిన కాల్స్ కు సురక్షితంగా లేము అనీ రీప్లే ఇచ్చిన పోలీస్ అధికారులు డయల్ – 100 ద్వారా అప్రమత్తం చేసి సంబంధిత లొకేషన్ కు అక్కడి లోకల్ పోలీస్ అధికారులను పంపడం జరుగుతుంది. స్మార్ట్ ఫోన్స్ లలో టీ – సేఫ్ యాప్ డౌన్లోడ్ చేసుకునే విధానం స్మార్ట్ ఫోన్స్ లోని ప్లే స్టోర్ లోకి వెళ్లి ట్రావెల్ సేఫ్ తెలంగాణ అని టైప్ చేస్తే టీ సేఫ్ కనిపిస్తుంది, ఇన్స్టాల్ చేసుకొని నోటిఫికేషన్స్ ను ఓకే చేసి మొబైల్ నం రిజిస్టర్ చేసి , పేరు ఇతర వివరాలు నమోదు చేసి సైన్ అప్ ఆప్షన్ నొక్కితే ఓటీపీ వస్తుంది. ఓటీపీ ఎంట్రీ చేస్తే డీటైల్స్ వెరిఫై చేసి అప్డేట్ చేస్తే మీ ఫోన్ లో యాప్ రడి అవుతుంది. వినియోగించే విధానం. మహిళలు తమ ప్రయాణం లో అభద్రతకు గురై తమ ప్రయాణం పై పోలీస్ పర్యవేక్షణ కావాలనుకున్నప్పుడు మొబైల్ లో టీ సేఫ్ యాప్ ను ఓపెన్ చేసి మానిటరింగ్ సర్వీస్ లోకి వెళ్తే స్టార్ట్ మానిటరింగ్ బటన్ వస్తుంది/ కనిపిస్తుంది, ఆ బటన్ ను క్లిక్ చేస్తే ఎక్కడి ఎక్కడి నుండి ఎక్కడికి వెళ్ళాలని అనుకుంటున్నాము, ఏ వెహికల్ లో వెళుతున్నాను, వెహికల్ నం లు నమోదు చేసి స్టార్ట్ ఆప్షన్ ను నొక్కగానే 4 డిజిట్స్ పాస్వర్డ్ అడుగుతుంది పాస్వర్డ్ ఎంట్రి చేయగానే ట్రిప్ పర్యవేక్షణ ఆక్టివ్ అవుతుంది . తరవాత ప్రతి 15 నిమిషాలకు ఒక సారి, వాహనం వెళ్ళవలసిన దారిలో కాకుండా వేరే దారిలో వెళ్ళిన, ఎక్కువ సేపు ఒకే చోట అగిన వెంట వెంటనే అలర్ట్ నోటిఫికేషన్ లు వస్తాయి వాటికి రీప్లే ఇవ్వాల్సి ఉంటుంది. రీప్లే ఇవ్వక పోయినా లేదా సురక్షితంగా ఉన్నారా అనీ వచ్చిన నోటిఫికేషన్ కు సురక్షితంగా లేము అనీ రీప్లే ఇచ్చిన పోలీస్ అధికారులు డయల్ –100 ద్వారా అప్రమత్తం చేసి సంబంధిత లొకేషన్ కు అక్కడి లోకల్ పోలీస్ అధికారులను పంపడం జరుగుతుంది. అలగే ఇదే యాప్ లో అత్యవసర సమయంలో ఉపయోగించాల్సిన డయల్ – 100 ఆప్షన్ కూడ ఉంటుంది. ఈ యాప్ ను ఉపయోగించడం ద్వారా ఏలాంటి వ్యక్తిగత సమచారం బహిర్గతం అవదు మరియు వారి వ్యక్తి గత సమచారం రహస్యంగా ఉంచబడుతుంది కావున మహిళలు ప్రయాణ సమయంలో అభద్రతకు గురైనప్పుడు, మహిళలు ఒంటరిగ ప్రయాణం చేసే సమయంలో టీ సేఫ్ సేవలను వినియోగించుకోనీ పోలీస్ భద్రతను పొందగలరు.

## ఊపఎన్నిక ఏర్పాట్ల పై రాజకీయ పార్టీల ప్రతినిధులతో సమావేశం

**మహబూబ్ నగర్, మేజర్ న్యూస్:** మహబూబ్ నగర్ స్థానిక సంస్థల నియోజకవర్గ శాసన మండలి ఊప ఎన్నిక నిర్వహణకు అన్ని ఏర్పాట్లు చేస్తున్నట్లు జిల్లా కలెక్టర్,ఊప ఎన్నిక రిటర్నింగ్ అధికారి జి.రవి నాయక్ అన్నారు.బుధవారం సమీకృత జిల్లా కార్యాలయాల సముదాయ భవనం లో సమావేశ మందిరం లో మహబూబ్ నగర్ స్థానిక సంస్థల నియోజక వర్గ ఊప ఎన్నిక నిర్వహణ ఏర్పాట్ల పై రాజకీయ పార్టీల ప్రతినిధులతో సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్,ఊప ఎన్నిక రిటర్నింగ్ అధికారి మాట్లాడుతూ ఈ నెల 28 న పోలింగ్ కు మహబూబ్ నగర్ స్థానిక సంస్థల నియోజక వర్గ పరిధి లో 10 పోలింగ్ కేంద్రాలు ఏర్పాటు చేసినట్లు తెలిపారు.పోలింగ్ ఉదయం 8 గంటల నుండి సాయంత్రం 4 గంటల వరకు జరుగుతుందని అన్నారు. మహబూబ్ నగర్ జిల్లాలో ఎం.పి.డి. ఓ కార్యాలయం లో, కొడంగల్ లో ఎం.పి.డి. ఓ కార్యాలయం లో,నారాయణ్ పెట్ లో ఎం.పి.డి. ఓ కార్యాలయం లో,వన పర్తి లో అర్.డి. ఓ కార్యాలయం సమావేశ మందిరం లో,జోగులాంబ గద్వాల లో జడ్.పి.సమావేశ మందిరం లో,కొల్లాపూర్ లో ప్రభుత్వ బాలికల జూనియర్ కళాశాల ,రూం నంబర్ 5 లో, నాగర్ కర్నూల్ లో ప్రభుత్వ జడ్.పి. బాలుర ఉన్నత పాఠశాల లో,అచ్చం పేట లో ప్రభుత్వ జడ్.పి బాలికల ఉన్నత పాఠశాల ,10 వ తరగతి , బి.సెక్షన్ తెలుగు మీడియం గది లో,కల్వకుర్తి లో ప్రభుత్వ జూనియర్ కళాశాలలో ,షాద్ నగర్ లో ఎం.పి.డి. ఓ కార్యాలయం సమావేశ మందిరం లో పోలింగ్ కేంద్రాలు ఏర్పాటు చేసినట్లు వివరించారు. పోలింగ్ రోజున ఓటర్ లు ఓటర్ గుర్తింపు కు జడ్.పి.టి.సి.,ఎం.పి.టి.సి.,కౌన్సిలర్ ,ఎక్స్ అఫిషియో సభ్యులు గుర్తింపు కార్డ్ చూపించాలని,లేదా ఎన్నికల కమిషన్ సూచించిన 12 ఫోటో గుర్తింపు కార్డ్ లలో ఏదైనా ఫోటో గుర్తింపు కార్డ్ తీసుకు రావాలని తెలిపారు. ఆధార్ కార్డ్,ఎం.జి.ఎన్.అర్.జి. ఏ జాబ్ కార్డ్,బ్యాంక్ లేదా పోస్ట్ ఆఫీస్ పాస్ బుక్ ఫోటో తో ఉన్నది,కార్మిక శాఖ ద్వారా జారీ చేసిన హెల్త్ ఇన్సూరెన్స్ స్మార్ట్ కార్డ్,డ్రైవింగ్ లైసెన్స్,పాన్ కార్డ్,భారత రిజిస్ట్రార్ జనరల్, ఎన్.పి.అర్ కింద జారీ చేసిన స్మార్ట్ కార్డ్,ఇండియన్ పాస్ పోర్ట్,ఫోటో తో కూడిన పెన్షన్ డాక్యుమెంట్స్,కేంద్ర,రాష్ట్ర ప్రభుత్వాలు,లేదా ప్రభుత్వ రంగ సంస్థలు,పబ్లిక్ లిమిటెడ్ కంపెనీ లు, జారీ చేసిన ఫోటో తో కూడిన సర్వీస్ గుర్తింపు కార్డ్ లు,ఎం.పి.లు,ఎం.ఎల్. ఏ.లు,ఎం. ఎల్.సి.లకు అధికారికంగా జారీ చేసిన గుర్తింపు కార్డ్ లు,భారత ప్రభుత్వ సామాజిక న్యాయ మంత్రిత్వ శాఖ వికలాంగులకు జారీ చేసిన యూనిక్ డిస్ అబిలిటీ గుర్తింపు కార్డ్ లలో ఏదైనా ఒకటి గుర్తింపు కు చూపించాలని అన్నారు. ఈ నెల 27 న డిస్ట్రిబ్యూషన్ సెంటర్ నుండి 10 పోలింగ్ కేంద్రాలకు ఎస్కార్ట్ తో పోలింగ్ మెటీరియల్ పంపిణీ చేయడం జరుగుతుందని అన్నారు.అన్ని పోలింగ్ కేంద్రాలలో వెబ్ కెమెరా లు,వీడియో గ్రఫీ నిర్వహించి కంట్రోల్ రూం నుండి మానిటరింగ్ చేయనున్నట్లు తెలిపారు. మహబూబ్ నగర్ జిల్లా కేంద్రం లో ప్రభుత్వ బాలుర జూనియర్ కళాశాలలో ఏప్రిల్ 2 న నిర్వహిస్తున్నట్లు తెలిపారు.ఉదయం 8 గంటలకు ప్రారంభం అవుతుందని తెలిపారు. ఎం.ఎల్.సి.ఎన్నిక ఓటింగ్ విధానం గురించి వివరించారు. ప్రాధాన్యత ప్రకారం అభ్యర్థికి ఓటు వేయాలని అన్నారు.చెల్లు బాటు కాని బ్యాలెట్ పేపర్ ల గురించి వివరించారు. పోటీ చేస్తున్న అభ్యర్థులకు వారి ఏజెంట్ లకు గుర్తింపు కార్డులు అంద చేసినట్లు తెలిపారు. ఎన్నికల ప్రవర్తనా నియమావళి ని పార్టీలు,అభ్యర్థులు పాటించాలని,ఎన్నికల చట్ట పరమైన నిబంధనల గురించి వివరించారు. ఎన్నికల పోస్టర్ లు, కర పత్రాలు ప్ర చురణ ప్రోఫార్మా గురించి వివరించారు. పోలింగ్ ఏజెంట్ లు,కౌంటింగ్ ఏజెంట్ లు నియామకం చేసుకొని జాబితా సమర్పించాలని అన్నారు. నిరక్షరాస్యులైన ఓటర్ లు వుంటే వారు సహాయకులు నియమించుకునే అవకాశం ఉందని,పోలింగ్ కు మందు 72 గంటలలో వారి పేర్లు అంద చేయాలని అన్నారు. ఈ సమావేశం లో స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ శివేంధ్ర ప్రతాప్,రెవెన్యూ అదనపు కలెక్టర్ మోహన్ రావు, బి.అర్.ఎస్.అభ్యర్థి నవీన్ కుమార్ రెడ్డి,ఏజెంట్ రాజేందర్ రెడ్డి,కాంగ్రెస్ పార్టీ నుండి ఏజెంట్ వినోద్ కుమార్,అభ్యర్థి తరపున ప్రతినిధి రవీందర్ రెడ్డి తదితరులు ఉన్నారు.

## బుద్ధారం చెక్ పోస్ట్ దగ్గర రూ 66 వేలు సీజ్

**గోపాలపేట మేజర్ న్యూస్ :** గోపాలపేట మండలం బుద్ధారం గండి దేవాలయం చెక్ పోస్ట్ దగ్గర వాహనాలు తనిఖీ చేస్తుండగా 66 వేల రూపాయలు నగదు సీజ్ చేసినట్లు ఎస్సై హరిప్రసాద్ తెలిపారు గురువారం వాహనాలను తనిఖీ చేస్తుండగా మారం రవికుమార్ రెడ్డి దగ్గర 66 వేల రూపాయలు ఎలాంటి ఆధారాలు లేకుండా ఉండడంతో ఆ రూపాయలను సీజ్ చేసినట్లు ఎస్సై తెలిపారు 50వేల రూపాయల కన్నా ఎక్కువ డబ్బులు ఉంటే తప్పనిసరిగా ఆధారాలు చూపించాలని ఎస్సై సూచించారు



## ఇసుక నిల్వలా ప్రదేశాన్ని పరిశీలించిన జిల్లా మైన్స్ అధికారులు



**మిడ్జిల్ మేజర్ న్యూస్ :** మండల పరిధిలోని అయ్యవారిపల్లి గ్రామ శివారులోని నిలువ చేసి ఉన్న ఇసుకను తరలించేందుకు కొందరు జిల్లా కేంద్రంలో నిర్మిస్తున్న సూపర్ స్పెషాలిటీ ఆస్పత్రి నిర్మాణం పేరిట అనుమతులు పొంది. అనుమతుల పేరుతొ అక్రమంగా ఇసుకను ఇతర ప్రాంతాలకు తరలిస్తున్నారని గ్రామ రైతులు జిల్లా అధికారులకు ఫిర్యాదు చేశారు. జిల్లా మైన్స్ ఏడీ సంజయ్ కుమార్ అదేశాల మేరకు మైన్స్ సర్వేయర్ సుజాత, మిడ్జిల్ ఆర్ఐ అంబిక, జూనియర్ అసిస్టెంట్ కృష్ణయ్యలతో పాటు మరికొందరు అధికారులు ఇసుకను తీసుకవెళుతున్న ప్రదేశాన్ని పరిశీలించారు. అస్పత్రికి తరలించకుండ ఇతర ప్రాంతాలకు ఇసుకను తరలించిన అధారాలను రైతులు, బీజేపీ, బీఆర్ఎస్ నాయకులు అధికారులకు చూపించారు. ప్రస్తుతం ఉన్న ఇసుక నిల్వలను కొలతలు తీసుకుని జిల్లా అధికారుల దృష్టికి తీసుకెళ్లి తదుపరి చర్యలు తీసుకుంటామని మైన్స్ సర్వేయర్ సుజాత తెలిపారు. సర్వేనంబర్ 386/2లో గల తన స్వంత భూమిలో తనకు తెలియకుండా ఇసుకను డంపు చేశారని, తనకు ఎలాంటి సమాచారం ఇవ్వకుండా ఇసుకను కాలి చేస్తున్నారని రైతు పండుగ బాల్ రెడ్డి అధికారులకు ఫిర్యాదు చేశారు. తన భూమి నుంచి ఇసుకను తరలించకుండ నిలిపివేయాలని బాల్ రెడ్డి అధికారులను కోరారు. ఈ కార్యక్రమంలో అధికారులు బిజెపి బిఆర్ఎస్ నాయకులు గ్రామస్తులు రైతులు తదితరులు పాల్గొన్నారు.

## పది పరీక్షా కేంద్రంలో కలెక్టర్ ఆకస్మికంగా తనిఖీ





**గద్వాల ప్రతినిధి, మేజర్ న్యూస్:** స్థానిక అభ్యాసన ఉన్నత పాఠశాలలో ఏర్పాటు చేసిన పదవ తరగతి పరీక్షా కేంద్రాన్ని జిల్లా కలెక్టర్ బి.యం. సంతోష్ గురువారం ఆకస్మికంగా తనిఖీ చేశారు. ఈ సందర్భంగా ప్రతిరూమ్‌కు వెళ్లి అయన వరిశీలించారు. మాస్‌కాపీ జరుగకుండా జాగ్రతలు తీసుకోవాలని సంబంధిత అధికారులకు సూచించారు. ఈ సందర్భంగా విద్యార్థులకు తాగునీరు, ఓఆర్ఎస్ ప్యాకెట్లు ఇతర సౌకర్యాలు, నిరంతరం విద్యుత్ సరఫరాలో ఎలాంటి అసౌకర్యాలు కలగకుండా అన్ని ఏర్పాట్లను పరిశీలించారు. ప్రతి ఒక్కరిని తనిఖీ చేసిన తర్వాత లోనికి పంపాలని, సెల్ ఫోన్ ను అనుమతించవద్దని ఆదేశించారు. ఎలాంటి లోటుపాట్లకు తావు లేకుండా పరీక్షలు ప్రశాంతంగా, సజావుగా జరిగేలా చూడాలని తెలిపారు. జిల్లాలో మొత్తం 7212 మంది విద్యార్థులు పరీక్షకు హాజరవుతున్నారని, ఈరోజు 7181 మంది విద్యార్థులు పరీక్షకు హాజరైనారని, 31 మంది విద్యార్థులు గైర్హాజరు అయినట్లు ఎం ఈ ఓ శ్రీనివాసులు కలెక్టర్ కు ఈ సందర్భంగా తెలియజేశారు. చీఫ్ ఎగ్జామినర్ స్వామి తదితరులు పాల్గొన్నారు.

## రజాకర్ సినిమా సినిమా కథ కాదు వాస్తవ కథ

**అచ్చంపేట మేజర్ న్యూస్ :** నిజాం పాలనలో రజాకర్ల సమయంలో మనదైన దేశంలో మన ప్రాంతంలో మన పూర్వీకులు పడ్డ కష్టాలు, నరకయాతన, మన కళ్ళ ముందు ఉంచే విధంగా చిత్రీకరించబడ్డ రజాకర్ సినిమాను ప్రతి ఒక్కరు చూడాలని విశ్వ హిందూ పరిషత్ నాగర్ కర్నూలు జిల్లా అచ్చంపేట అధ్యక్షులు వెంకటేశ్వర శర్మ గురువారం ఒక ప్రకటనలో కోరారు. రజాకర్ సినిమా కథ కాదని ఇది వాస్తవ కథ అని హిందూ సమాజం పై జరిగిన ధమనకాండ ప్రపంచ చరిత్రలోనే ఎక్కడ ఇంతటి దుర్మార్గం జరగలేదని, కుట్రపూరితంగా మరుగుపరిచిన మన చరిత్రను కళ్లకు కట్టినట్టు చూపించారని ఇలాంటి మహెూన్నత చారిత్రాత్మక సినిమాను అందరూ తిలకించాలని ఆయన కోరారు. విశ్వహిందూ పరిషత్ అచ్చంపేట మన సభ్యులందరికీ గురువారం సాయంత్రం ఐదున్నర గంటలకు అచ్చంపేట పట్టణంలోని సాయిరాం థియేటర్లో సినిమాను వీక్షించేందుకు అవకాశం కల్పిస్తున్నామని అన్నారు. ప్రతి హిందూవు చూడాల్సిన సినిమా రజాకర్ అని అన్నారు.

# అరాచకాలు, ఆక్రమణలు, దోపిడీ రాజ్యం పోయింది

- ఎమ్మెల్యే యెన్నం శ్రీనివాస్ రెడ్డి - కాంగ్రెస్ పార్టీలో చేరిన బిఆర్ఎస్ కౌన్సిలర్లు, కార్యకర్తలు
- కల్వకుంట్ల కవిత అరెస్టుతో బిఆర్ఎస్ పార్టీ కనుమరుగు
- మాజీ ముఖ్యమంత్రి, మంత్రులు, ఎమ్మెల్యే లు చేసిన అవినీతి పై చట్టబద్ధంగా చర్యలు ఉంటాయి





**మహబూబ్‌నగర్, మేజర్‌న్యూస్:** అరాచకాలు, ఆక్రమణలు, దోపిడీ రాజ్యం పోయి, ప్రజలు స్వేచ్ఛగా, సంతోషంగా ఈ తెలంగాణ రాష్ట్రంలో జీవించే అవకాశం ప్రజాస్వామ్య వ్యవస్థ ద్వారా ప్రజా పాలన సాగిస్తున్న కాంగ్రెస్ పార్టీ కల్పించిందని స్థానిక ఎమ్మెల్యే యెన్నం శ్రీనివాస్ రెడ్డి తెలిపారు. గురువారం జిల్లా కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో 12, 26, 33, 45వ వార్డు కౌన్సిలర్ ల ఆధ్వర్యంలో బిఆర్ఎస్ పార్టీ కి చెందిన కౌన్సిలర్ మునీర్, కౌన్సిలర్ చిన్న, కౌన్సిలర్ ఉమర్‌తో పాటు 200 మంది నాయకులు, కార్యకర్తలు ఎమ్మెల్యే యెన్నం శ్రీనివాస్ రెడ్డి సమక్షంలో కాంగ్రెస్ పార్టీ లో చేరారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కల్వకుంట్ల కవిత అరెస్టుతో తెలంగాణ రాష్ట్ర ప్రజలకు బిఆర్ఎస్ పార్టీ పరిస్థితి అర్థం అయింది అని, రాష్ట్రంలో కేసిఆర్ తో పాటు ఓ డజన్ మంది, ఇక్కడ మాజీమంత్రితో ఓ అరడజన్ మంది ఉంటారని తెలంగాణ గడ్డపై ఇంకా బిఆర్ఎస్ ఉండదని, గత ప్రభుత్వంలో పనిచేసిన ముఖ్యమంత్రి, మంత్రులు, ఎమ్మెల్యేలు చేసినటువంటి అరాచకాలు, అవినీతి పై చట్టబద్ధంగా చర్యలు ఉంటాయి అని, తప్పకుండా వారు జైలుకు వెళ్ళడం తథ్యం అని ఆయన స్పష్టం చేశారు. తెలంగాణ రాష్ట్రం ఇచ్చిన పార్టీగా తెలంగాణ రాష్ట్ర అభివృద్ధి కూడా చేయాల్సిన బాధ్యత కాంగ్రెస్ పార్టీ పైన ఉందని, అందుకే కాంగ్రెస్ పార్టీ తెలంగాణ రాష్ట్ర అభివృద్ధి కి ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి సారధ్యంలో అన్ని వర్గాల ప్రజల సంక్షేమం కోసం నిరంతరం పనిచేస్తూ, ముందుకు సాగుతోంది అని ఆయన స్పష్టం చేశారు. గత పది సంవత్సరాలుగా దండుకోవడం దాచుకోవడం తప్ప చేసిన అభివృద్ధి ఏమీ లేదు అని, అభివృద్ధి మాటున అరాచకాలు, ప్రశ్నించిన వారిపై కేసులు తప్ప బిఆర్ఎస్ నాయకులు చేసిందేమిలేదని ఆయన స్పష్టం చేశారు. గత పది సంవత్సరాల సమయంలో అన్ని వ్యవస్థలను విధ్వంసం చేసి ప్రజలను తప్పు దోవ పట్టించిన ఘన చరిత్ర బిఆర్ఎస్ పార్టీది అని ఆయన మండిపడ్డారు. కాంగ్రెస్ పార్టీ పేదల పక్షాన ఉంటుందని, పేదల సంక్షేమం కోసం పనిచేసే పార్టీ అని, పేద బడుగు బలహీన వర్గాల కోసం ప్రతి క్షణం పనిచేస్తున్న ఏకైక పార్టీ కాంగ్రెస్ పార్టీ అని ఆయన చెప్పారు. ఉమ్మడి మహబూబ్ నగర్ జిల్లా అభివృద్ధి లో అద్భుతమైన రీతిలో ముందుకు దూసుకుపోతున్నదని, అందులో భాగంగానే, ముఖ్యమంత్రి గా ప్రమాణస్వీకారం చేసిన మూడునెలలు నిండకుండానే 3000 కోట్లతో అగ్రికల్చర్, వెటర్నరీ, నర్సింగ్ కళాశాల లతో పాటు నారాయణ పేట కొడంగల్ ఎత్తిపోతల పథకానికి శ్రీకారం చుట్టారు అని ఆయన చెప్పారు. మహబూబ్ నగర్ జిల్లా కేంద్రంలోని పాలమూరు విశ్వవిద్యాలయం లో లా కళాశాల తో పాటు, ఇంజనీరింగ్ కళాశాల ఏర్పాటు కోసం ఎఐసిటి అనుమతుల కోసం మౌళిక మైన ఆదేశం ఇవ్వడం జరిగింది అని, మహబూబ్ నగర్ జిల్లా కేంద్రంలో స్కిల్ డెవలప్మెంట్ సెంటర్ కోసం ఐటి శాఖ మంత్రి శ్రీధర్ బాబు అనుమతి ఇచ్చారని, మున్సిపల్ పరిధిలోని ప్రతి వార్డు లో రోడ్డు, డ్రైనేజీ వ్యవస్థ నిర్మాణాలకు 40 కోట్ల రూపాయలు అనుమతులు హైదరాబాద్ లోని మున్సిపల్ అడ్మినిస్ట్రేషన్ కార్యాలయంలో సిద్ధంగా ఉన్నాయని, ఎన్నికల కోడ్ ముగిసిన వెంటనే ఈ పనులు ప్రారంభం అవుతాయని ఆయన స్పష్టం చేశారు. బిఆర్ఎస్ పాలనలో ఒక్క ప్రాజెక్టు కూడా కట్టలేదని, ఒక్క కళాశాల కూడా ఏర్పాటు కాలేదు అని, ఒక్క పరిశ్రమ కూడా ప్రారంభించింది లేదని ఆయన ఎద్దేవా చేశారు. ప్రతి ఎకరాకు సాగునీరు అందించే విధంగా ప్రతి క్షణం పనిచేస్తామని, ఆయన స్పష్టం చేశారు. మహబూబ్ నగర్ జిల్లా ను తెలంగాణ రాష్ట్రంలోనే కాదు భారతదేశంలోనే అద్భుతంగా తీర్చిదిద్దేందుకు ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి కృతనిశ్చయంతో ఉన్నారనీ, వారికి బాసటగా మనం నిలిచి ముఖ్యమంత్రి ఇంచార్జీ గా కొనసాగుతున్న మహబూబ్ నగర్ ఎంపి సీటును అత్యధిక మెజారిటీతో గెలిపించి రేవంత్ రెడ్డి కి బహుమతి గా ఇవ్వాలని ప్రజలకు ఆయన విజ్ఞప్తి చేశారు. వచ్చే పార్లమెంటు ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీకి బిజెపి పార్టీకి మధ్య పోటీ ఉంటుందని , బిఆర్ఎస్ పార్టీ అసలు ఏమాత్రం పోటీ ఇవ్వదని, భారీ మెజారిటీతో పార్లమెంటు అభ్యర్థి వంశీచంద్ రెడ్డి గెలువపోతున్నారని ఆయన ధీమా వ్యక్తం చేశారు. ఎవరెన్ని కుట్రలు కుతంత్రాలు చేసినా రాబోయే పార్లమెంటు ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ జెండా ఎగరడమే తథ్యం అని ఆయన స్పష్టం చేశారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ చైర్మన్ ఆనంద్ గౌడ్, వైస్ చైర్మన్ షబ్బీర్ అహ్మద్, కాంగ్రెస్ నాయకులు ఎన్ పి వెంకటేష్, కౌన్సిలర్ మునీర్, కౌన్సిలర్ తిరుమల వెంకటేశ్, మోతినగర్ కౌన్సిలర్ పాషా, కౌన్సిలర్ గిరి, కౌన్సిలర్ చిన్న, డిసిసి ప్రధాన కార్యదర్శి సిరాజ్ ఖాద్రీ, కాంగ్రెస్ సోషల్ మీడియా ఇంచార్జీ సిజె బెనహర్, మాజీ జిల్లా మహిళా అధ్యక్షురాలు బెక్కెరి అనిత, జిల్లా మైనారిటీ సెల్ చైర్మన్ ఫయాజ్, పట్టణ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు లక్ష్మణ్ యాదవ్, అన్వర్, మాజీ కౌన్సిలర్ బి.శివ శంకర్, తఖి, రమేష్ , మహ్మద్ సాదిక్, తదితరులు పాల్గొన్నారు.

## మట్టితో ఫిల్టర్ ఇసుక తయారు చేస్తే మైనింగ్ అధికారులకు పట్టదా



**నవాబ్ పేట మేజర్ న్యూస్ :** నవాబ్ పేట మండల పరిధిలోని ఇప్పటూర్ చౌటపల్లి కారూర్ మల్లారెడ్డి పల్లి గ్రామాల పరిధిలో ఉన్న వాగులో మట్టితో ఫిల్టర్ ఇసుక తయారు చేస్తున్న వారిపై కొన్ని రోజుల పాటు వస్తున్న వార్తలను చూసి మైనింగ్ అధికారులు తమకేమీ తెలియనట్లుగా వార్తలకు స్పందించడం లేదు.వాగు పరిసర ప్రాంతాలలో ఉన్న కొందరు వ్యక్తులు ఎన్నో సంవత్సరాలుగా మట్టిని తీసి ఫిల్టర్ ఇసుక తయారు చేస్తున్న వారిపై సూర్య దినపత్రికలో ప్రసారం చేస్తున్న విషయం పై సంబంధించిన మైనింగ్ అధికారులకు సంప్రదించడానికి వెళ్ళగా అక్కడ మైనింగ్ అధికారి ట్రాన్స్ఫర్ అయ్యారు అని కొత్తగా వచ్చిన మైనింగ్ అధికారి సంజయ్ కూమార్ ఫీల్డ్ లో వెళ్లారని అక్కడ ఉన్న సిబ్బంది సూర్య న్యూస్ రిపోర్టర్ కు సమాధానం ఇచ్చారు. ఏదిఏమైనా ఫిల్టర్ ఇసుక తయారు చేస్తున్న వారిపై చట్టపరమైన చర్యలు తీసుకోవాలని చుట్టుపక్కల ఉన్న రైతులు ప్రజలు కోరుకుంటున్నారు. మైనింగ్, రెవెన్యూ,పోలీసు అధికారులు వారిపై ప్రత్యేక నిఘా ఏర్పాటు చేసి చట్టపరమైన చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేస్తున్నారు.


విలేకరులు కావలెను

సంచలన దినపత్రికగా పేరొందిన నేటి దినపత్రిక సూర్య లో పనిచేసేందుకు ఆసక్తి కలిగిన విద్యావంతులకు, విలేకరులకు

వనపర్తి జిల్లా : కొత్తకోట, మదనాపురం, ఆత్మకూర్, అమరచింత, పెబ్బేర్ రూరల్, ఖిల్లాఘణపురం, ఏదుల

ఏరియాల్లో అవకాశం కల్పిస్తోంది.

సీనియర్లకు ప్రాధాన్యత ఇవ్వబడును.

ఆసక్తి కలిగిన వారు సంప్రదించాల్సిన నెంబరు

9948271112, 7702532903